# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 09 సంచిక :306 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: మంగళవారం 18-02-2025 | పేజీలు:4 వెల: 2.00


## కుంభమేళాలో కొనసాగుతున్న భక్తుల రద్దీ..

ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ లో జరుగుతున్న మహా కుంభమేళాకు నిత్యం యాత్రికులు వరదలా పోటెత్తుతున్నారు. గంగ, యమున, సరస్వతి నదులు కలిసే పవిత్ర త్రివేణీ సంగమంలో పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. ఈ క్రమంలో కుంభమేళా ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకూ రికార్డు స్థాయిలో భక్తులు ప్రయాగ్‌రాజ్‌ను సందర్శించారు. ఈ మేళా జరుగుతున్న త్రివేణి సంగమం లో ఆదివారం సాయంత్రం వరకూ 53 కోట్ల మందికిపైగా భక్తులు పుణ్య స్నానాలు ఆచరించినట్లు యూపీ సర్కార్ ప్రకటించింది. ప్రపంచంలోనే ఇంత మంది భక్తులు పాల్గొన్న మొదటి కార్యక్రమంగా కుంభమేళా రికార్డు సృష్టించింది.కాగా, పౌష్ పూర్ణిమ సందర్భంగా జనవరి 13వ తేదీన మహాకుంభమేళా ప్రారంభమైంది. ఫిబ్రవరి 26 శివరాత్రి వరకూ ఈ కుంభమేళా కొనసాగనుంది. దాదాపు 45 రోజులపాటూ జరిగే ఈ మహా కుంభమేళాకు ప్రపంచం నలుమూలల నుంచి దాదాపు 50 కోట్ల మంది భక్తులు వస్తారని యూపీ ప్రభుత్వం ముందుగానే అంచనా వేసింది. అయితే, అంచనాలకు మించి భక్తులు తరలివస్తున్నారు.

## కారణజన్ముడు కేసీఆర్ కొడుకుగా పుట్టడం నా అదృష్టం



హైదరాబాద్,ఫిబ్రవరి17: కారణజన్ముడు కేసీఆర్ కొడుకుగా పుట్టడం తన పూర్వజన్మ సుకృతమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కేసీఆర్ కేవలం తనకు మాత్రమే కాదు యావత్ తెలంగాణ జాతికి హీరో అని పేర్కొన్నారు. ఉద్యమం కోసం నడుం బిగించిన నాడు మీడియా లేదు, మద్దతు లేద గుర్తుచేశారు. మీడియా, మనీ, మజిల్ పవర్ లేకుండా తెలంగాణను సాధించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని చెప్పారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా ఉద్యమాన్ని నడిపారు. చావు నోట్లో తలపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారన్నారు. కేసీఆర్ 71వ జన్మదినం సందర్భంగా హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలిలో విపక్ష నేత మధుసూధనా చారి, ఎమ్మెల్యే హరీశ్ రావు, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో కలిసి భారీ కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణను స్వప్నించి సాకారం చేసిన మహోన్నతుడు కేసీఆర్ అని చెప్పారు. రాష్ట్రంలో ఎవరిని కదిపినా మళ్లీ కేసీఆర్ రావాలంటున్నారని వెల్లడించారు. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలనే లక్ష్యంతో అందరం కలిసి పనిచేద్దామన్నారు. కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ జాతిది వీరోచితమైన చరిత్ర అని మండలిలో విపక్ష నేత మధుసూదనా చారి అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ఎంతో నష్టపోయిందని చెప్పారు. ఈ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాన్ని చూసి కేసీఆర్ చలించిపోయారని తెలిపారు. తెలంగాణ ఏర్పాటును అడ్డుకునేందుకు ఎన్నో కుట్రలు జరిగాయని వెల్లడించారు. స్వరాష్ట్ర ఏర్పాటు తర్వాత కేవలం ఏడాదిలో దేశం మొత్తం మనవైపు చూసేలా తయారు చేశారని చెప్పారు. తెలంగాణను ఆకాశమంత ఎత్తుకు తీసుకెళ్లిన నాయకుడు కేసీఆర్ అని చెప్పారు. కేసీఆర్ సత్తా ఏంటో చంద్రబాబు, వైస్సార్‌కు తెలుసని వెల్లడించారు.

కేసీఆర్ అంటే నాలుగుకోట్ల మంది ప్రజల భావోద్వేగం : హరీశ్‌రావు

కేసీఆర్ అంటే నాలుగు కోట్ల మంది ప్రజల భావోద్వేగమని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. కేసీఆర్‌కు తెలంగాణకు ఉన్న బంధం పేగు బంధమని చెప్పారు. కేసీఆర్ ది తెలంగాణ ప్రజలది తల్లీబిడ్డల బంధమని తెలిపారు. 1969 మలిదశ ఉద్యమ సమయంలో కేసీఆర్ వయసు 15 ఏండ్లని, అప్పుడే జై తెలంగాణ అని నినదించిన నాయకుడని చెప్పారు. వేల గంటల మేధోమథనం తర్వాత కేసీఆర్ తెలంగాణ ఉద్యమానికి శ్రీకారం చుట్టారన్నారు. తెలంగాణ కోసం అన్ని పదవులు త్యాగం చేసిన నాయకుడని తెలిపారు. ప్రొఫెసర్ జయశంకర్ లాంటి ఎంతోమంది మేధావులు కేసీఆర్ వెంట నడిచారన్నారు. ఉద్యమ సమయంలో కేసీఆర్ను ఎన్నో రకాలుగా వేధించారని చెప్పారు. తెలంగాణ వచ్చిందంటే కేసీఆర్ మొండి పట్టుదలే కారణమని తెలిపారు.

## ప్రారంభమైన పెద్దగట్టు జాతర...ఎటుచూసినా జనసంద్రం...

సూర్యాపేట,ఫిబ్రవరి17: శ్రీ లింగమంతులస్వామి (పెద్దగట్టు) జాతర ప్రారంభమైంది. ఆదివారం అర్ధరాత్రి దేవరపెట్టె చేరుకోవడంతో దురాజ్ పల్లి పెద్దగట్టు జాతర ప్రారంభమైంది. 'ఓ లింగ ఓ లింగా' నామస్మరణతో పెద్దగట్టు మారుమ్రోగుతోంది. గుట్ట చుట్టూ వాహనాలు చేరి.. జాతర భక్త జనసంద్రంగా మారింది. సోమవారం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపీ రఘువీర్ రెడ్డి లింగమంతుల స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. జాతర సందర్భంగా ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థలకు జిల్లా కలెక్టర్ సెలవులు ప్రకటించారు. గా తెలంగాణలో సమ్మక్క సారలమ్మ జాతర తరువాత రెండో అతిపెద్ద జాతరగా పేరొందిన సూర్యాపేట శ్రీ లింగమంతులస్వామి (పెద్దగట్టు) జాతర ఆదివారం రాత్రి ప్రారంభమైంది. జాతరలో కీలకమైన దేవరపెట్టె (అందెనపు చౌడమ్మ, లింగమంతుల స్వామి ఉత్సవ మూర్తులు)కు ఆనవాయితీ ప్రకారం కేసారం గ్రామంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవరపెట్టెను ఊరేగింపుగా ఆదివారం అర్ధరాత్రికి దురాజ్‌పల్లిలోని పెద్దగట్టుకు చేర్చారు. దీంతో జాతర ప్రారంభమైనట్లు నిర్వాహకులు ప్రకటించారు. కేసారంలోని మెంతబోయిన వంశస్తులకు చెందిన దేవరగుడిలో దేవరపెట్టెకు నిర్వహించిన ప్రత్యేక పూజల్లో మున్నా, గొర్ల, కులస్తులతోపాటు సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీషరెడ్డి, తెలంగాణ పర్యాటకాభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేషరెడ్డి, మాజీ ఎంపీ బడుగుల



లింగయ్యయాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఇక, పెద్దగట్టు జాతర నేపథ్యంలో హైదరాబాద్– విజయవాడ మార్గంలో ట్రాఫిక్ మళ్లింపు చేస్తున్నామని కోదాడ డీఎస్పీ ఎం. శ్రీధర్‌రెడ్డి తెలిపారు. విజయవాడ నుంచి హైదరాబాద్ వైపు వెళ్లే వాహనాలు కోదాడ సమీపంలోని బాలాజీనగర్ ఫ్లైఓవర్ వద్ద ట్రాఫిక్‌ను మళ్లించి, హుజుర్‌నగర్, మిర్యాలగూడ, నల్లగొండ, నార్కెట్‌పల్లి మీదుగా హైదరాబాద్‌కు పంపుతారు. హైదరాబాద్ నుంచి విజయవాడ వెళ్లే వాహనాలను కూడా అదే మార్గంలో కోదాడ వద్ద జాతీయ రహదారితో కలవనున్నాయి. ఈ నెల 20వ తేదీ వరకు ఈ ట్రాఫిక్ మళ్లింపు ఉంటుంది.

## మధ్యంతర పిటీషన్లపై సుప్రీంకోర్టు అసహనం

న్యూఢిల్లీ: 1991 నాటి ప్రార్థనా స్థల చట్టాల చట్టం(ప్లేసెస్ ఆఫ్ వర్షిప్ యాక్ట్)పై ఇంకా పిల్స్ దాఖలయ్యాయి. ఆ చట్టాన్ని సవాల్ చేస్తూ కేసులు ఫైల్ చేయడాన్ని సుప్రీంకోర్టు తప్పుపట్టింది. మధ్యంతర అప్లికేషన్లు దాఖలు చేయడానికి ఓ పరిమితి ఉండడానికి అత్యున్నత న్యాయస్థానం గుర్తించడది. చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ పీవీ సంజయ్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం .. ప్రార్థన స్థలాల చట్టం అమలుపై వాదనలు చేపట్టింది. మధ్యంతర పిటీషన్‌లు ఎక్కువ కావటంతో ఇవాళ ఆ కేసును విచారించకుండా స్వీకరించలేమంటున్నారు. త్రిసభ్ ధర్మాసనం ముందు మరీ ఎక్కువ సంఖ్యలో పిటీషన్లు ఉన్నాయని, ఈ కేసును మళ్లీ ఏప్రిల్ మొదటి వారంలో విచారించనున్నట్లు సుప్రీం నిరూపించింది. మధ్యంతర పిటీషన్లు వేయడానికి ఓ పరిమితి ఉండాలని జస్టిస్ సంజీవ్ ఖన్నా అన్నారు.ప్రార్థన స్థలాల చట్టంపై అనేక రాజకీయ పార్టీలు మధ్యంతర పిటీషన్లు దాఖలు చేశాయి. వాటిలో కాంగ్రెస్ పార్టీ, సీపీఐ, జమాత్ ఉల్మా హింద్,ఎంఐఎం ఉన్నాయి. ఆ పార్టీలన్నీ ప్రార్థనా స్థలాల చట్టాన్ని సమర్థించాయి. ఆ చట్టాన్ని సవాల్ చేస్తున్న పిటీషన్లు ఈ పార్టీలు వ్యతిరేకించాయి. గత విచారణ సమయంలోనూ అనేక



పిటీషన్లకు అనుమతి ఇచ్చినట్లు సుప్రీం ధర్మాసనం విడుదల. మధ్యంతర పిటీషన్లకు అనుమతి ఇవ్వరాదు అంటూ సీనియర్ న్యాయ వాది దుశ్యంత్ దవే తెలిపారు. ఒక వేళ కొత్త ప్రశ్నిస్తే మాత్రమే, కొత్త పిటీషన్‌లు స్వీకరించాలని సుప్రీం నిర్ధారణ.

## సైబర్ నేరాల నివారణకు.. సైబర్ స్మార్ట్..




కర్నూలు : అవగాహనతోనే సైబర్ నేరాల బారిన పడకుండా ఉండగలమని, ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పట్ల అవగాహన ఏర్పరచుకొని, వాటి బారిన పడకుండా జాగ్రత్త వహించాలని ఏపీ పరిశ్రమలు, వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖ మంత్రి టీజీ భరత్, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. ఇటీవల సమాజంలో పెరిగిపోతున్న సైబర్ నేరాల నివారణకు ఈరోజు కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆధ్వర్యంలో కర్నూలు ఆర్ఎస్ రోడ్డులోని స్థానిక కేవీఆర్ కళాశాలలో విద్యార్థినీలకు సైబర్ స్మార్ట్ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.వివిధ రకాల సైబర్ నేరాలు వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలకు సంబంధించిన సైబర్ నేరాల లఘు చిత్రాలను ప్రొజెక్టర్ ద్వారా ప్రదర్శించి, సదస్సుకు హాజరైన విద్యార్థినీలకు అవగాహన కల్పించారు. మంత్రి టీజీ భరత్, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సైబర్ నేరాల పోస్టర్లను, వీడియోలను ఆవిష్కరించారు. సైబర్ నేరాల అవగాహన పోస్టర్లను, వీడియోలను సోషల్ మీడియా వేదికగా ప్రజలకు చేర్చే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు.ఈసందర్భంగా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ%ఔ% సైబర్ నేరాల బారిన పడకుండా ముఖ్యంగా మహిళలు, యువత జాగ్రత్తగా ఉండాలన్నారు. కస్టమ్స్ అధికారులమని, పోలీసు, బ్యాంకు అధికారులమని నిజంగా, స్వయంగా మాట్లాడినట్లు మోసాలకు పాల్పడతున్నారన్నారు. ఫేక్ కాల్స్ అయినప్పటికీ అది నిజమని నమ్మి మోసపోతున్నారన్నారు. బ్యాంకు ఖాతాలను హ్యాక్ చేయడానికి సైబర్ నేరగాళ్ళు ప్రయత్నిస్తుంటారని, స్ట్రాంగ్ పాస్ వర్డ్స్ ఉంచుకోవాలన్నారు. ఫేస్ బుక్, ఇన్ స్టా గ్రామ్, వంటి సోషల్ మీడియాల్లో జాగ్రత్తగా ఉండాలన్నారు. నిజమైన ఫోటోలు, ఫేక్ ఫోటోలు గుర్తుపట్టలేనంతగా మార్ఫింగ్ చేసి మోసాలు చేస్తున్నారన్నారు. విద్యార్థినులు చదువుపై శ్రద్ధ వహించాలన్నారు. పోటీతత్వం ఎక్కువగా ఉందన్నారు. ప్రస్తుత సమాజంలో ప్రతిఒక్కరూ సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండి, సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు.జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ%ఔ% ఇటీవల కాలంలో ప్రస్తుత సమాజంలో స్మార్ట్ ఫోన్లు ఎక్కువవుతున్నాయని, టెక్నాలజీ పెరగడంతో పాటు సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయన్నారు. డిజిటల్ అరెస్టు, జాబ్ ఫ్రాడ్స్, కేవైసీ, ఓటీపీ మోసాలు, పెట్టుబడి మోసాలు, కోరియర్ ఫ్రాడ్స్, ఆధార్ కార్డు, డెబిట్ కార్డు, క్రెడిట్ కార్డు బ్లాక్ అయిందని, లింకు వస్తుంది క్లిక్ చేయాలని, జాబ్ ఇస్తామని చెప్పి అనేక రకాలుగా మోసాలు చేస్తున్నారన్నారు. డిజిటల్ అరెస్టు, కెవైసి %-% ఓటిపి ప్రాడ్స్, జాబ్ ఫ్రాడ్స్ , ఇన్వెస్ట్ మెంట్ ఫ్రాడ్స్ వంటి లఘు చిత్రాల ద్వారా జిల్లా వ్యాప్తంగా రేపటి నుండి విద్యా సంస్థలు, పాఠశాలలు, కళాశాలలు, పట్టణాలు, గ్రామాల్లో సైబర్ నేరాల బారిన పడకుండా సైబర్ నేరాల గురించి ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కాల్ చేసి సమాచారం అందించి ఫిర్యాదు చేయాలన్నారు. సైబర్ క్రైమ్ జరిగిన వెంటనే సైబర్ క్రైం హెల్ప్ లైన్ నెంబర్ 1930కి ఫిర్యాదు చేస్తే తప్పక న్యాయం జరుగుతుందన్నారు. సైబర్ క్రైమ్ పోర్టల్ సైబర్ క్రైమ్ గవర్నమెంట్ ఇన్లో బాధితులు వివరాలు నమోదు చేయాలన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ పోలీసు అధికారులను సంప్రదించి సైబర్ నేరం జరిగిన వివరాలను తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు కేవీఆర్ కళాశాల ప్రిన్సిపాల్ వీవీ సుబ్రమణ్య కుమార్, క్లస్టర్ యూనివర్సిటి వైస్ చాన్సలర్ డీవీఆర్ సాయి గోపాల్ , క్లస్టర్ యూనివర్సిటి రిజిస్ట్రార్ కట్టా వెంకటేశ్వర్లు, కర్నూలు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి.హుస్సేన్ పీరా, కర్నూలు డీఎస్పీ జె.బాబు ప్రసాద్, కర్నూలు పట్టణ పోలీసు అధికారులు, సైబర్ ల్యాబ్ సిబ్బంది, కేవీఆర్ కళాశాల విద్యార్థినీలు పాల్గొన్నారు.

## కేసీఆర్ ఫ్లెక్సీల తొలగింపు..ఆర్టీసీ క్రాస్ రోడ్డులో బీఆర్ఎస్ ధర్నా



హైదరాబాద్,హైదరాబాద్‌లో హైడ్రా అధికారులు అత్యుత్సాహం ప్రదర్శించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను, బ్యానర్‌లను తొలగించారు. కొన్నిచోట్ల ఫ్లెక్సీలు, బ్యానర్లను చించేశారు. కానీ వాటి పక్కనే ఉన్న బీజేపీ, కాంగ్రెస్ పార్టీల పోస్టర్లను మాత్రం అలాగే వదిలేశారు. ముఖ్యంగా బీజేపీ ఎంపీ కిషన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకుడు షబ్బీర్ అలీ, ఇతర కాంగ్రెస్ నాయకుల ఫ్లెక్సీలను అస్సలు ముట్టుకోలేదు.కేసీఆర్ ఫ్లెక్సీలపై హైడ్రా అధికారుల తీరుపై బీఆర్ఎస్ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే కేసీఆర్ పోస్టర్లు, ఫ్లెక్సీలు ఎక్కడ కనబడ్డా వెంటనే తీసేయాలని తెలంగాణ సీఎంవో నుంచి డైరెక్ట్ ఆదేశాలు వచ్చాయని జీహెచ్‌సీ, హెచ్‌ఎండీఏ అధికారులు చెబుతున్నారు. సీఎంవో నుంచి ఆర్డర్స్ వచ్చాయి కాబట్టి తీస్తున్నాం.. మమ్మల్ని ఏం చేయమంటారని వాపోతున్నారు.కాగా, కేసీఆర్ జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ , బ్యానర్లను తొలగించడంపై బీఆర్ఎస్ నాయకులు హైదరాబాద్‌లోని ఆర్టీసీ క్రాస్ రోడ్డు వద్ద ధర్నా జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ యువ నాయకుడు జై సింహా మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజాపాలన విడిచిపెట్టి.. బీఆర్ఎస్‌ను అణిచివేయాలని కుట్రలు చేస్తుంది. కాంగ్రెస్ ఎన్ని కుట్రలు చేసినా బీఆర్ఎస్ పార్టీ ఇంకా బలపడుతుందని చెప్పారు. అనంతరం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

## పోలీసులకు లిఖితపూర్వక వివరణ ఇచ్చిన పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి


హైదరాబాద్,ఫిబ్రవరి17: ఫామ్‌హౌస్‌కు సంబంధించి వివరాలు ఇవ్వాలని నోటీసుల్లో పోలీసులు పేర్కొన్నారు. దీంతో న్యాయవాదితో కలిసి వచ్చిన ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి మొయినాబాద్ పోలీసులకు సోమవారం లిఖితపూర్వకంగా వివరణ ఇచ్చారు. కోడి పందాలు ఆడించిన ఫామ్ హౌస్ తనదేనని 2023 వర్రా రమేష్ కుమార్ రెడ్డికి లీజ్‌కు ఇచ్చినట్లు పోచంపల్లి పేర్కొన్నారు. రమేష్ కుమార్‌తో పాటు మరొకరి కూడా లీజ్‌కు ఇచ్చినట్లు వెల్లడించారు. లీజ్ పత్రాలను కూడా పోలీసులకు అందజేశారు పోచంపల్లి. లీజ్‌కు ఇచ్చిన భూమిని ఏపీకి చెందిన వ్యాపారి భూపతి రాజు శివ కుమార్ వర్మ అలియాస్ గబ్బర్ సింగ్ తీసుకున్నట్లు లేఖలో పేర్కొన్నారు. కోడి పందాలకు తనకు ఎలాంటి సంబంధం లేదని పోలీసులకు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి వివరణ ఇచ్చారు. కాగా.. భూపతిరాజు శివకుమార్ వర్మ అలియాస్ గబ్బర్ సింగ్ అనే వ్యక్తి అదే ఫామ్‌హౌస్‌లో రెండు మూడు సార్లు పెద్దఎత్తన కోడిపందాలు, క్యాసినోలు నిర్వహించినట్లు తెలుస్తోంది. ఇటీవల మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో మరోసారి కోడిపందాలు నిర్వహించాడు గబ్బర్ సింగ్. సంక్రాంతి పండగ తర్వాత మిగిలిన కోళ్లను ఫామ్‌హౌస్‌కు తీసుకువచ్చి కోడిపందేలు నిర్వహించినట్లు తెలుస్తోంది. ఇందులో చాలామంది బిజినెస్‌మెన్స్, రియల్‌ఎస్టేట్ వ్యాపారులు కోడిపందాలకు హాజరయ్యారు. దీనిపై పక్కా సమాచారంతో ఎస్వోటీ పోలీసులు ఫామ్‌హౌస్‌పై దాడులు చేశారు. అయితే అప్పటికే పలువురు తప్పించుకోగా.. కొంతమందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కోళ్ల పందాలు నిర్వహిస్తున్న భూపతి రాజు శివకుమార్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ దాడిలో మొత్తం 64 మందిని అరెస్టు చేశారు. పందాలకు వినియోగిస్తున్న రూ.30 లక్షల నగదు, 55 లగ్జరీ కార్లు, పందాల కోసం ఉపయోగించే 86 కోళ్లు, కోడి కత్తులను స్వాధీనం చేసుకున్నారు. అరెస్ట్ అయిన వారిలో 10 మంది తెలంగాణకు చెందిన



వారు కాగా.. మిగిలిన వారు అంతా ఏపీ వాసులే. ఈ వ్యవహారంపై మొయినాబాద్ పోలీస్ స్టేషన్‌లో గేమింగ్ చట్టం, జంతువులపై క్రూరత్వం నిరోధక చట్టం కింద కేసు నమోదు అయ్యాయి. అయితే ఈ ఫామ్‌హౌస్ యజమానిగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ ఉండటంతో ఆయనకు నోటీసులు నోలీసులు ఇవ్వగా, పోచంపల్లి శ్రీనివాస్ ఈ మేరకు వివరణ ఇచ్చారు.

## టీవీ9 ఫుట్బాల్ టాలెంట్ హంట్ ప్రోగ్రాం

ఫుట్బాల్ మహాయజ్ఞం గా అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను తయారు చేసే లక్ష్యంతో దేశవ్యాప్తంగా ఫుట్బాల్ క్రీడలో అత్యంత ప్రతిభావంతమైన నైపుణ్యం కలిగిన 20 మంది బాల,బాలికలను ఎంపిక చేసి ఆస్ట్రియా, జర్మనీ దేశాలలో శిక్షణ ఫైనల్ రౌండ్ సెలెక్షన్ ట్రయల్స్ కు ఎంపికైన నల్గొండ చత్రపతి శివాజీ ఫుట్బాల్ క్లబ్ క్రీడాకారుడు రాచూరి వెంకటసాయి .. TV9 ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫుట్బాల్ టాలెంట్ హంట్ ప్రోగ్రాం ఫుట్బాల్ టైగర్స్ మరియు టైగ్రెసెస్ ఎంపికలలో భాగంగా ఈనెల 14,15 తేదీల్లో సౌత్ ఇండియా సెలక్షన్స్ బెంగళూరు రాష్ట్రంలో జరిగిన ట్రయల్స్ లో అద్భుతమైన ఫుట్బాల్ ఆట ద్వారా నల్గొండ చత్రపతి శివాజీ ఫుట్బాల్ క్లబ్ కు చెందిన రాచూరి వెంకటసాయి వచ్చే మార్చి నెలలో 8, 9 తేదీల్లో ఢిల్లీలో జరిగే ఫైనల్ రౌండ్ సెలక్షన్ కు ఎంపికైనాడని, తెలంగాణ రాష్ట్రం నుండి ఎంపికైన ఏకైక క్రీడాకారుడని ఉమ్మడి నల్గొండ జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ ఫుట్బాల్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యుడు బొమ్మపాల గిరిబాబు తెలిపారు.ఈ సందర్భంగా నల్గొండ జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శరత్చంద్ర పవార్ IPS గారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ క్రీడాకారున్ని ఉద్దేశించి



మాట్లాడుతూ టీవీ9 టాలెంట్ హంట్ ఫుట్బాల్ టైగర్స్ మరియు టైగ్రెస్సెస్ ఫైనల్ రౌండ్ కు ఎంపికైన రాచూరి వెంకటసాయి ని ప్రత్యేకంగా అభినందిస్తూ, ఇది మన నల్లగొండ జిల్లా కి ఎంతో గర్వకారణం అని తెలియజేస్తూ, తల్లిదండ్రులు కూడా తమ పిల్లల భవిష్యత్తు కొరకు చదువు, క్రమశిక్షణ తోపాటు వారి కెరీర్ పై ప్రత్యేకమైన దృష్టి సారించాలని తెలియజేస్తూ, క్రీడాకారుడి తండ్రి రాచూరి గణేష్ ను కూడా అభినందించారు.

### రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

హైదరాబాద్,ద్విచక్ర వాహనాన్ని ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో ఇద్దరు మృతి చెందిన సంఘటన సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలంలో సోమవారం చోటుచేసుకుంది... పోలీసుల వివరాల ప్రకారం... మండలంలోని గొట్టిగార్పల్లి సమీపంలో ఎదురుగా వస్తున్న బైకును ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. దీంతో మోటారు సైకిల్‌పై వెళ్తున్న ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం సంగారెడ్డి జిల్లా దవాఖానకు తరలించారు.

సంపాదకీయం

మంగళవారం 18-02-2025

# జనాభాకు తగ్గట్లుగా వస్తూత్పత్తి ఏదీ ?!

ద్రవ్యోల్బణం అరికట్టడానికి...దిగుమతులపై సుంకాలు తగ్గేలా చేయడానికి ముందుగా మన విదేశాంగ విధానం సమీక్షించుకోవాలి. దేశంలో వస్తూత్పత్తి పెరిగేలా చేఉకోవడంలో మనం చైనా నుంచి నేర్చుకోవాలి. వియత్నాం,క్యూబా, కొరియా లాంటి దేశాలు కూడా ప్రపంచంతో పోటీపడగలిగేలా వస్తూత్పత్తిలో ముందుకు సాగుతున్నాయి. ఇప్పటికీ మనం ఎలక్ట్రానిక్ గూడ్స్ విషయంలో ప్రపంచ దేశాలపైనే ఆధారపడి ఉన్నాం. గూగుల్ సిఇవో, మైక్రోసాఫ్ట్ సిఇవోలు మనవారే ఉన్నా..ఈ రంగంలో మనం అంతగా రాణించడం లేదు. దేశీయంగా మన ఉత్పత్తులను పెంచుకుని మనం సుంకాలు విధించే స్థితిలో ఉంటే..అవి ప్రపంచ దేశాలకు అవసరమైతే మన డిమాండ్ పెరుగుతుంది. మేకిన్ ఇండియా, ఓకల్ ఫర్ లోకల్ వంటి నినాదాలు క్షేత్రస్థాయికి వెళ్లడం లేదు. దేశంలో మానవవనరులు విపరీతంగా ఉన్నాయి. జనాభా 140 కోట్లు దాటి చైనాను మించి పోయాం. చైనా లాగా వేస్ట్ మేనేజ్‌మెంట్‌లో మనం ముందుకు పోవాలి. అందుకు అనుగుణంగా నిర్ణయాలు, ప్రోత్సాహకాలు అసవరం. మనదగ్గర పండే పంటలకు గిట్టుబాటు ధరలతో పాటు, ఎగుమతులు చేసుకునేలా సరళీకరణ విధానాలు రావాలి. అప్పుడే బియ్యం, మిర్చి, పత్తి వంటివి ఎగుమతి కాగలవు. అలా మన వస్తువులకు సుంకాలను మనమే విధించగలం. ఇప్పుడు అమెరికా సుంకాలపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. మనకు అవసరమున్న వస్తువులనే దిగుమతి చేసుకుంటే సుంకాల బాధతో పాటు, విదేశీమారకం బాధ తప్పుతుంది. కానీ దేశంలో ఇన్నేళ్లయినా ఈ విషయంలో మనం స్పష్టతతో లేమా అన్న అనుమానం కలుగుతోంది. అందుకే విదేశాలు ముఖ్యంగా అమెరికా లాంటి దేశాలు తీసుకునే నిర్ణయాలతో మన ఆర్థిక వ్యవస్థ, మార్కెట్లు ఒడిదుడుకులకు గురవుతున్నాం. చైనాలో అలాంటి పరిస్థితి మాత్రం కానరావడం లేదు. అందుకే అమెరికా అధ్యక్షుడిగా గెలిచిన డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలతో మన దేశంలోని సామాన్యులందరిపై ప్రభావం పడుతున్నది. సుంకాలు పెంచుతామని హెచ్చరించారు. ఇటీవల ట్రంప్ తీసుకున్న పలు నిర్ణయాలతో డాలర్ క్రమంగాబలపడుతున్నది.అదే క్రమంలో మన రూపాయి మరింత బలహీన పడుతోంది. విదేశీ ఇన్వెస్టర్లు ఇండియా నుంచి వేల కోట్లను యూఎస్‌కు తరలించుకుపోతుండడంతో మన స్టాక్‌మార్కెట్లు కుదేలవుతున్నాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ క్రమంగా పతనమై.. మనం విదేశాల నుంచి దిగుమతి చేసుకునే వస్తువుల రేట్లు పెరుగు తున్నాయి. దీంతో విదేశీ మరకాల నిల్వలు క్రమంగా తగ్గిపోతున్నాయి. ముఖ్యంగా చమురు ధరలు పెరగడం వల్ల నిత్యావసరాల రేట్లు పైకి ఎగబాకుతున్నాయి. ఇలాంటి గందరగోళ పరిస్థితుల్లో ఇన్వెస్టర్లు గోల్డ్ వైపు చూస్తుండడంతో వాటి రేట్లు సైతం అనూహ్యంగా అందనంతగా పెరుగుతున్నాయి. పరిస్థితి ఇలాగే కొనసాగితే త్వరలోనే డాలర్‌తో రూపాయి మారకం విలువ రూ. 100కు, గోల్డ్‌రేట్‌రూ.లక్షకు చేరుతుందని.. దీని వల్ల మనదేశంలోని సామాన్యులపై మరింత భారం తప్పదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే బంగారం ధరలు చుక్కలు చూపుతున్నాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ రోజురోజుకూ పతన మవుతున్నది. ఇటీవలి కాలంలో వేగంగా పడిపోతున్న రూపాయి మారకం విలువ ఫిబ్రవరి 5న 87.38 ఆల్ టైమ్ కనిష్టానికి చేరింది. గతేడాది నవంబర్‌6న అమెరికా ఎన్నికల్లో ట్రంప్‌విజయం సాధించడంతో డాలర్ బలపడ్డు వస్తున్నది. ఇది రూపాయి విలువపై ప్రభావం చూపుతున్నది. నవంబర్ 5న డాలర్‌తో పోలిస్తే రూ. 84.16 గా ఉన్న రూపాయి విలువ క్రమంగా తగ్గుతూ డిసెంబర్19న 85 మార్క్ చేరింది. ట్రంప్ ప్రెసిడెంట్ గా బాధ్యతలు స్వీకరించాక దూకుడుగా తీసుకుంటున్న పలు నిర్ణయాలతో కేవలం నెలన్నర వ్యవధిలో డాలర్‌విలువ 2 రూపాయల మేర పెరిగింది. ఇటీవల ట్రంప్.. కెనడా, మెక్సికో దేశాల వస్తువులపై 25 శాతం, చైనా వస్తువులపై 10 శాతం దిగుమతి సుంకం విధించారు. దీంతో అంతర్జాతీయంగా సంక్షోభ పరిస్థితులు నెలకొని డాలర్ బలపడుతుండగా, డాలర్‌పైనే ఎక్కువగా ఆధారపడి ఉన్న ఆసియా కరెన్సీలు పతనం అవుతున్నట్లు నిపుణులు చెబుతున్నారు. మరీ ముఖ్యంగా అమెరికా ఆర్థిక వ్యవస్థ రాణిస్తుండడం, అక్కడ బాండ్లపై మంచి రిటర్న్ వస్తుండటంతో మన దగ్గర విదేశీ పెట్టుబడులు వెనక్కి వెళ్తున్నాయి. మన స్టాక్ మార్కెట్లో విదేశీ ఇన్వెస్టర్లు జనవరి నుంచి ఇప్పటివరకు రూ.68,441 కోట్లకు పైగా వెనక్కి పట్టుకు పోయారు. దీని వల్ల స్టాక్ మార్కెట్లు కుదేలవుతూ లక్షల కోట్ల మేర ఇన్వెస్టర్ల సంపద ఆవిరైపోతోంది. డాలర్లకు డిమాండ్ పెరిగి, రూపాయి బలహీనపడుతోంది. ఫలితంగా అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడాయిల్ ధరలు దారుణంగా పెరిగిపోతున్నాయి. దీంతో దిగుమతులు ఖరీదవుతున్నాయి. మరోపక్క ద్రవ్యోల్బణం పెరగడంతో కార్పొరేట్ సంస్థల ఆదాయాలు, లాభాలు తగ్గుతున్నాయి. ఆర్థిక కార్యకలాపాలు మందగించి, ఉద్యోగాల్లో కోత, సరుకుల సరఫరా తగ్గడం వంటి సవాళ్లు ఎదురవుతున్నాయి. అటు విదేశాల్లో చదువుతున్న విద్యార్థులకు ఫీజులు, ఖర్చుల మొత్తం పెరిగి తల్లిదండ్రులు తల పట్టుకుంటున్నారు. ద్రవ్యోల్బణం పెరగడం, ప్రజల కొనుగోలు శక్తి క్షీణించడంతో ముమ్ముందు నిత్యావసరాల ధరలు మరింత పెరుగుతాయనే ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ క్రమంలో దేశీయంగా మానవవనరులను ఉపయోగించుకోవాలి. ఏదో ఒకపనిద్వారా ప్రపంచానికి అవసరమైన వస్తువుల ఉత్పత్తిపై దృష్టి సారించాలి. దీంతో నిరుద్యోగం నిర్మూలించడంతో పాటు, వస్తూత్పత్తి పెరిగి, అంతర్జాతీయ మార్కెట్‌లో నిలదొక్కుకోగలం.

# బిజెపి పాచికగా రాష్ట్రపతి పాలన...

న్యూఢిల్లీ,ఢిల్లీ ఎన్నికలలో విజయం సాధించిన బిజెపి కొత్త ముఖ్యమంత్రి ఎవరనేది ఇంకా నిర్ణయించవలసి వుండగా మణిపూర్ మంటల మధ్య ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ రాజీనామా చేసి నిష్క్రమించాల్సి వచ్చింది. ఇంకా చెప్పాలంటే ఆయన అనివార్యంగా తొలగించబడ్డారు. 2023మే నెలలో మణిపూర్‌లో జాతి కలహాలు మొదలై దేశమంతా దుమారం రేగినా చలించని కేంద్ర మోడీ సర్కారు అక్కడ హుటాహుటిన రాష్ట్రపతి పాలన విధించింది. ఇప్పటికైనా ఏదో ఒకటి చేశారని అనుకుందామా అంటే ఇది తాత్కాలికమేననీ, సరైన పరిస్థితులు నెలకొనగానే ఎత్తివేస్తామనీ చెబుతున్నారు. మణిపూర్ మంటలు మలుపులలో రెండు విషయాలు స్పష్టమవుతున్నాయి. మొదటిది ఎన్ని ఎన్నికలు ఎన్ని రకాలుగా గెలిచినా దేశంలోని చాలా రాష్ట్రాలలో బిజెపి తీవ్ర సవాళ్లను ఎదుర్కొంటూ దేశంలో చాలా సంక్షోభాలకు కారణమవుతున్నది. రెండవది తన స్వల్ప రాజకీయ మనుగడ కోసం దీర్ఘకాలిక ప్రయోజనాలను బలిచేయడానికి, విద్వేష రాజకీయాలు కొనసాగించడానికి ఆఖరుకు రాజ్యాంగ సూత్రాలను కూడా మంట గలపడానికి వెనుకాడదు.సాంకేతిక చిట్కాలతో రాజ్యాంగానికి ఇష్టానుసారం వ్యాఖ్యానాలు చెబుతూ స్వార్థపూరత పోకడలకు దిగజారడానికి మణిపూర్ కన్నా మరో ఉదాహరణ అవసరం వుండదు. ఎప్పుడూ లేని విధంగా ఈశాన్య భారతం తన గుప్పిట్లోకి వచ్చిందని గొప్పలు చెప్పుకునే బిజెపి నాయకత్వం మణిపూర్ సంక్షోభం వల్ల ఆ ప్రాంతంపై వినాశకర ప్రభావాన్ని బేఖాతరు చేసి అవకాశవాద రాజకీయాలు నడిపింది. అటు గిరిజన తెగలకు వ్యతిరేకంగానూ, మరోవైపున మతాల వారీగానూ తాను సాగిస్తున్న రాజకీయ హోమానికి దాన్ని బలిపీఠంగా మార్చింది. హైకోర్టు చేసిన అనర్థదాయక వ్యాఖ్యలే ఆధారంగా బీరేన్ సింగ్ సర్కారు దురుద్దేశపూర్వకంగా అంత:కలహాల అగ్నికీలలకు ఆజ్యం పోసింది. గిరిజనులకు ఉద్దేశించిన రిజర్వేషన్ మైదానాలలో ప్రధానంగా స్థిరపడిన మెయితీలకు ఎందుకు ఇవ్వకూడదని హైకోర్టు అసందర్భ వ్యాఖ్యానం చేయడం ఒకటైతే అందుకు తమకు అభ్యంతరం లేదని ఆయన ప్రభుత్వం చెప్పడంలో దురుద్దేశం ఇదే. కుకీ, జో, మెయితీ తెగల మధ్య మొదలైన ఈ వివాదంలో ఆయన బాహాటంగా రెండో పక్షం వహించారు. కుకీలలో క్రైస్తవ మత ప్రభావం ఎక్కువగా వుండటం, ఈ తెగల తగాదా చాటున మత రాజకీయాలు కూడా దాగి వుండటం పరిస్థితిని జటిలం చేసింది. చాప కింద నీరులా కొన్ని తీవ్రవాద శక్తుల ప్రభావం వుందనే సాకు చూపి ఈ సమస్యను కేవలం సాయుధ బలగాలతో పరిష్కరిస్తానన్నట్టు కేంద్ర హెూం శాఖ వ్యవహరించింది.

అల్లకల్లోలం

2023 మే నుంచి తీవ్రతరమైన మణిపూర్ జాతి ఘర్షణల్లో 250 మందికి పైగా మరణించగా హింసా కాండలో వందల మంది గాయపడ్డారు. 60,000 మంది ప్రజలు నివాసాలు కోల్పోయి శరణార్థులుగా మారారు. కుకీ ప్రాబల్యంగల కొండ ప్రాంతాలకూ, మైతేయీలు ప్రధానంగా ఉన్న లోయ ప్రాంతానికి మధ్య ఒక రక్షిత ప్రాంతాన్ని ఏర్పాటు చేయడానికే 60 వేల మంది కేంద్ర పోలీసు బలగాలను నియోగించవలసిన పరిస్థితి దాపురించింది. వాస్తవం ఏమంటే ఒకరికి సంబంధించిన ప్రాంతంలోకి మరొకరు అడుగు పెట్టే పరిస్థితే లేకుండా పోయింది. హింసా ప్రజ్వలన ఇంఫాల్ తదితర జిల్లాల్లో విద్యార్థుల తీవ్ర స్థాయిలో నిరసనలకు కారణమైంది. పోలీసులతో ఘర్షణలు ఇంఫాల్ తూర్పు పశ్చిమ జిల్లాలలో కర్ఫ్యూ విధించడానికి దారితీశాయి. ఇంటర్నెట్ మొబైల్ డేటా కూడా నిలిపివేయబడ్డాయి. ఇరుపక్షాలతో సంప్రదింపులు, చర్చలు జరిపి రాజకీయ సమస్యను పరిష్కరించడంలో వైఫల్యం ఒకటైతే దాన్ని స్వార్థానికి వాడుకోవాలనే కుట్రలు మంటలు ఎగదోశాయి. కేంద్ర పోలీస్ బలగాలు ప్రత్యేకించి అస్సాం రైఫిల్స్ కీలక స్థానంలోకి వచ్చాయి. మెయితీ రాజకీయ పక్షాలు అస్సాం రైఫిల్స్‌ను ఇతర కేంద్ర బలగాలను ఉపసంహరించాలని కోరుతుంటే కుకీలతో ఒప్పందాలను రద్దు చేయాలనే వాదన మరోవైపు నుంచి వచ్చింది. కుకి తీవ్రవాదులు డ్రోన్లను, రాకెట్లను ప్రయోగించటం వల్ల బయటి శక్తులు చొరబాటు గురించిన ఆందోళన జాతీయ భద్రతపై సందేహాలకు కారణమైంది. ముఖ్యమంత్రి నివాసంపైన కూడా దాడులు, నిరసనలు జరిగాయి.

బీరేన్ సింగ్ పక్షపాత వైఖరి

కుకీ మిలిటెంట్ గ్రూపులతో ఆపరేషన్ల నిలుపుదల ఒప్పందం రద్దు చేయాలని డిమాండ్ మాజీ ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ నుంచి కూడా రావడం వల్ల కొండ ప్రాంతాల్లో మరోసారి తిరుగుబాటు కార్యక్రమాలు పెరిగాయి. కొన్ని మెయితీ తీవ్రవాద సంస్థల పట్ల సానుకూల సహాయ పాత్ర వహించారు. ఇటీవలనే బయటికి వచ్చిన ఒక ఆడియో ఫైల్‌ను అల్లర్లపై దర్యాప్తు జరుపుతున్న విచారణ కమిషన్‌కు సమర్పించారు. ముఖ్యమంత్రి తన అధికార నివాసం నుంచి తీవ్రవాద సంస్థలతో మాట్లాడటం, పోలీసు ఆయుధాగారం నుంచి వేలాది ఆయుధాలు కొల్లగొట్టిన వారి పట్ల ఆయన అనుకూలంగా ఉండటం వెల్లడించే ఆడియో టేపులు కూడా న్యాయ విచారణ సంస్థకు అందాయి. ముఖ్యమంత్రి పాక్షిక పాత్ర పూర్తిగా తెలిసి కూడా మోడీ ప్రభుత్వం బిజెపి కేంద్ర నాయకత్వం అతన్నే పదవిలో కొనసాగించారంటే రాజకీయ వ్యూహాలు, అంతర్గత కలహాలే కారణం.



బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ లు మెయితీ తీవ్రవాద జాతి దురభిమానానికి మరింత ఆజ్యం పోయడానికే నిర్ణయించుకున్నాయి గనకే ఈ తీవ్రవాద సంస్థ వ్యవస్థాపకుడైన టెంగోల్ ఎల్ సనజోబాను రాజ్యసభ సభ్యుడిగా చేశారు. ఈ సుదీర్ఘమైన ప్రతిష్టంభనతో అన్ని తరగతులలోనూ తీవ్రవాదులకు మరింత బలం చేకూరింది. ప్రధాని నరేంద్ర మోడీ మాత్రం ఈ కాలమంతటా ఒక్కసారి కూడా మణిపూర్ సందర్శించడానికి నిరాకరిస్తూ తన ఆశీస్సులు ఎటున్నాయో స్పష్టం చేశారు.

అవిశ్వాసం భయంతోనే

తన దాకా వస్తేగానీ తెలియదన్నట్టే సమాజంలో అంత:కలహాలకు స్పందించని బిజెపి అధిష్టానం స్వంత పార్టీలో అంతర్గత కలహాలు రాగానే కళ్లు తెరిచినట్టు నటిస్తున్నది. హెూం శాఖ మాజీ కార్యదర్శి అజరు కుమార్ భల్లాను గవర్నర్‌గా నియమించినప్పుడే అమిత్ షా ఆలోచన తేలిపోయింది. 60 మంది సభ్యులు గల శాసనసభలో బిజెపికి 32 స్థానాలున్నాయి. ఏడు స్థానాలున్న నాగా పీపుల్స్ పార్టీ, ఆరుగురున్న జెడియు కూడా మద్దతు తెలిపాయి. కాంగ్రెస్‌కు 5, నాగా పీపుల్స్ ఫ్రంట్‌కు 5, కుకీ అలయన్స్‌కు 2, ముగ్గురు ఇండిపెండెంట్లు ఎన్నికైనారు. అయితే ఈ అలజడి తర్వాత ఎన్‌పిపి మద్దతు వెనక్కు తీసుకుంటున్నట్టు ప్రకటించింది. మరో దశలో జెడియు రాష్ట్ర నాయకత్వం కూడా అదే విధమైన ప్రకటన చేసింది. అయితే నితీష్ కుమార్‌పై ఒత్తిడి తెచ్చి ఆ ప్రకటన ఉపసంహరింపచేశారు. కానీ ఇంతలో ఇంట్లోనే ముసలం పుట్టిందన్న కథనాలు వచ్చాయి. బీరేన్ సింగ్ సర్కారుకు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు అవిశ్వాస తీర్మానం నోటీసు ఇచ్చాయి. ఈ దశలో ఆయన శాసనసభ సమావేశం ఏర్పాటు చేశారు గానీ శాసనసభా పక్ష సమావేశానికి సగం మంది హాజరు కాకపోవడంతో మద్దతు లేదని స్పష్టమైంది. రాజీనామా చేయడానికి సింగ్ వెళ్లినప్పుడు కూడా ఆయన వెంట పద్నాలుగు మంది ఎంఎల్‌ఎలు మాత్రమే వున్నారంటే సంకేతం అదే. రాజీనామా అన్నాక కూడా ఆయన బృందాన్ని ఢిల్లీ పిలిపించుకుని కేంద్ర నేతలు మంతనాలు జరిపినా మరో నాయకుడిని ఎంపిక చేసి సర్కారు నడిపించే అవకాశం కనిపించలేదు. దీర్ఘకాలికంగా సంక్షుభితంగా వున్న రాష్ట్ర పరిస్థితి రీత్యా శాసనసభను రద్దు చేయవచ్చని అనేక మంది పొరబడ్డారు. ఏదో విధంగా ఎంత చిన్న రాష్ట్రమైనా తమ గుప్పిట్లో పెట్టుకోవాలనే బిజెపి స్వభావానికే అది విరుద్ధం. శాసనసభను సమావేశపరిస్తే అవిశ్వాస తీర్మానంలో ఓడిపోవడం ఖాయం. దాంతో రాజీనామాను సాకుగా చూపి గవర్నర్ సమావేశాలను రద్దు చేస్తున్నట్టు ప్రకటించారు. ఒకసారి సభ జరుగుతుందన్నాక గవర్నర్ పాత్ర వుండదు. ఆయన మరో ప్రత్యామ్నాయ ప్రభుత్వ ఏర్పాటుకు ప్రయత్నించాలి. లేదా అవిశ్వాస తీర్మానం అయ్యాక రంగ ప్రవేశం చేయాలి. ప్రభుత్వం లేకుండా సమావేశం వద్దనుకుంటే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు జరిగేవరకూ కొనసాగమని కోరాలి. అవేవీ చేయకుండా పిలిచిన అసెంబ్లీ సమావేశాలను రద్దు చేయడం రాజకీయ శృంగ భంగాన్ని తప్పించుకోవడానికి మాత్రమే. రెండు సమావేశాల మధ్య ఆరునెలలకు మించి వ్యవధి వుండరాదనే రాజ్యాంగ నిర్దేశం రీత్యా సమావేశాలను వాయిదా వేస్తే కుదరదు. కనుకనే రాష్ట్రపతి పాలనతో గవర్నర్ అడ్డు చక్రం వేశారు. ఈలోగా ఏదోలా రాజకీయ అతుకులతో కథ నడిపించాలంటే సభ్యులపై ఒత్తిడి తేవాలి. వలలు వేయాలి. రాష్ట్రంలో పరిస్థితిని అదుపులోకి తేవడానికి కేంద్రం కష్టపడుతున్నట్టు చెబుతున్నా నిజమైన వ్యూహం మాత్రం ఇదే. ఎవరిని నాయకుడిని చేసినా సభలో, పాలనలో నెగ్గే పరిస్థితి లేదు.

జరగాల్సిందేమిటి?

బిజెపి ఎత్తుగడలు ఏమైనా మణిపూర్‌కు కావలసింది శాంతి సామరస్యాలే. జాతి కలహాలను చల్లార్చి ప్రజాస్వామిక విలువలను బతికించుకోవడం, దేశానికి అవసరం. సాయుధ బలగాల నీడలో కేంద్రం పరోక్ష పెత్తనం ఎక్కువ కాలం సాగించడం క్షేమదాయకం కాదు. ఎందుకంటే ఇప్పటికీ అక్కడ పరిస్థితి కల్లోలితంగానే వుంది. అనేకమంది భయోత్పాతంతో బతుకుతున్నారు. సమాజంలో వివిధ వర్గాల్లో సాయుధ గ్రూపుల ప్రాబల్యం పెరిగిపోయింది. కేంద్రం అండదండలతో మాజీ ముఖ్యమంత్రి అనుసరించిన పక్షపాత వైఖరిలో భాగంగా ఇరు పక్షాల సయోధ్య కోసం వలంటీర్లు అనేవారు పుట్టుకొచ్చి ఆయుధాలతో స్వైరవిహారం చేస్తూ కొత్త బెడదగా మారారు. ఈ దేశంలో సాయుధ చర్యలకు పాల్పడేవారే గాక మయన్మార్‌లో సాయుధ పోరాటం చేస్తున్న వారు

# మరోమారు వార్తల్లోకి శీష్‌మహల్

న్యూఢిల్లీ,ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆప్ అధినేత కేజీవ్రాల్‌ను కష్టాలు వెంటాడు తున్నాయి. ఇప్పటికే ఢిల్లీలో అధికారం కోల్పోయి.. నిరాశలో ఉన్న కేజీవ్రాల్‌కు కేంద్రం షాకిచ్చింది. 'శీష్ మహల్' అక్రమాలపై దర్యాప్తునకు కేంద్రం ఆదేశించింది. బంగ్లా పునరుద్ధరణ పనుల్లో అక్రమాలు జరిగాయాంటూ బీజేపీ ఎమ్మెల్యే విజేంద్ర గుప్తా లెఫ్టినెంట్ గవర్నర్ వీకే.సక్సేనాకు ఫిర్యాదు చేశారు. ఎల్జీ ఆదేశాలతో ఫిబ్రవరి 13న కేంద్ర ప్రజా పనుల శాఖ నివేదిక సమర్పించింది. తాజాగా పునరుద్ధరణలో జరిగిన అవకతవకలపై దర్యాప్తు చేయాలంటూ కేంద్రం ఆదేశించింది. ప్రభుత్వ ఖజానాను విలాసవంతమైన వస్తువులకు ఖర్చు చేశారని బీజేపీ ఆరోపించింది. ఈ నేపథ్యంలో సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ దర్యాప్తుకు ఆదేశించింది. దాదాపు 8 ఎకరాల విస్తీర్ణంలో 6 ఫ్లాగ్‌స్టాఫ్ బంగ్లాను పునరుద్ధరణకు ఆప్ ప్రభుత్వం భవన నిబంధనలను ఉల్లంఘించిందనే ఆరోపణలపై విచారించి సమగ్ర నివేదిక తయారుచేయాలని కేంద్రం సీపీడబ్ల్యూడీని ఆదేశించింది. అధికారిక నివాసానికి పొరుగునున్న నాలుగు ప్రభుత్వ ఆస్తులను చట్టవిరుద్ధంగా విలీనం చేసి విలాసవంతమైన శీష్‌మహల్‌ను విస్తరించారని దిల్లీ భాజపా అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవా ఆరోపించారు. ఆ ఆస్తుల విలీనాన్ని రద్దు చేయాలని కోరుతూ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనాకు లేఖ రాశారు. దేశ రాజధానిలో భాజపా ప్రభుత్వాన్ని ఏర్పాటుచేశాక నూతన ముఖ్యమంత్రి శీష్‌మహల్‌లో ఉండబోరని పేర్కొన్నారు. దిల్లీలోని 6 ఫ్లాగ్ స్టాఫ్ రోడ్‌లో ఉన్న ప్రభుత్వ బంగ్లాను అరవింద్ కేజీవ్రాల్ సీఎంగా ఉన్న సమయంలో అధికారిక నివాసంగా వినియోగించారు. ఈ బంగ్లాను 'శీష్ మహల్ గా భాజపా అభివర్ణిస్తోంది. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి ఆయన 7–స్టార్ రిసార్ట్‌గా మార్చుకున్నారని విమర్శించింది. దిల్లీ అసెంబ్లీ ఎన్నికల సమయంలోనూ ఆప్ మోసాలకు ఆ మహల్ ఓ ఉదాహరణ అంటూ భాజపా ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లింది. నాలుగు కోట్ల మందికి ఇళ్లు కట్టించామని, కానీ.. తానేమీ అద్దాల మేడ కట్టుకోలేదని ప్రధాని మోదీ దుయ్యబట్టిన సంగతి తెలిసిందే. ఆప్ ప్రభుత్వంపై వచ్చిన ఈ అవినీతి ఆరోపణలు అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీని దెబ్బతీశాయి. భాజపాకు విజయాన్ని కట్టబెట్టాయి. అందుకే విమర్శలకు తావులేకుండా ఆ బంగ్లాకు దూరంగా ఉండాలని భాజపా యోచిస్తున్నట్లు సమాచారం.ఈ బంగ్లాలో 2015 నుంచి 2024 వరకు కేజ్రీవాల్ నివాసం ఉన్నారు. ఆ సమయంలో బంగ్లా పునర్ నిర్మాణ పనుల్లో ప్రభుత్వ ఖజానాను వృధా చేశారని బీజేపీ ఆరోపించింది. మొత్తానికి ఆప్ అధికారాన్ని కూడా కోల్పోయింది. ఇక 27 ఏళ్ల తర్వాత బీజేపీ అధికారాన్ని చేజిక్కించుకుంది. ఈ నేపథ్యంలో ఆప్ హయాంలో జరిగిన అవకతవకలపై కేంద్రం దృష్టి సారించింది. ఢిల్లీలో మొత్తం 70 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. బీజేపీ 48, ఆప్ 22 స్థానాలు గెలుచుకుంది. ఇక ముఖ్యమంత్రి పేరును ఇంకా ప్రకటించలేదు. ఇందుకోసం అధిష్టానం తీవ్ర కసరత్తు చేస్తోంది. మహిళలకు ఛాన్స్ ఉండొచ్చని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇంకోవైపు కేజీవ్రాల్‌ను ఓడించిన పర్వేష్ వర్మకు ముఖ్యమంత్రిగా అవకాశం ఉండే ఛాన్సుందని వార్తలు వినిపిస్తున్నాయి.

# కొత్త వ్యూహమేనా!?

అమరావతి,వైసీపీ అధికారంలో ఉన్న ఐదేళ్ల కాలంలో ఆ పార్టీ నేతలు అధికార మదంతో వ్యవహరించారు. వైఎస్ జగన్ దగ్గర నుంచి కింది స్థాయి కార్యకర్తల వరకు మేము ఏం చేసినా చెల్లుబాటు అవుతుందన్న ధీమతో హద్దులు మీరి ప్రవర్తించారు. ప్రతిపక్ష పార్టీల నేతలను ఇబ్బందులకు గురిచేయడంతోపాటు.. సామాన్య ప్రజలనుసైతం నానా రకాలుగా ఇబ్బందులు పెట్టారు. సీన్ కట్ చేస్తే గత ఎన్నికల్లో ఓటు ద్వారా వైసీపీకి ప్రజలు గట్టి గుణపాఠం చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కూడా కొందరు వైసీపీ నేతలు నోరుపారేసుకుంటున్నారు. ఇంకా మేమే అధికారంలో ఉన్నామన్న భ్రమల్లోనే ఉన్నారు. అయితే ఇప్పుడు సీన్ రివర్స్ అవుతోంది. ఐదేళ్లు అధికారం మత్తులో హద్దులు మీరి ప్రవర్తించిన వైసీపీ నేతలపై కూటమి ప్రభుత్వం కొరడా ఝుళిపిస్తోంది.వైసీపీ హయాంలో అవినీతి అక్రమాలను వెలికితీస్తూ ఒకవైపు.. అధికారం మత్తులో నోరుపారేసుకున్న నేతలపై మరో వైపు కేసులు నమోదు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకుంటున్నది. దీంతో వైసీపీ నేతల్లో భయం పట్టుకుంది. చాలా మంది వైసీపీ నేతలు తమ వంతు ఎప్పుడొస్తుందోనన్న భయంతో వణికిపోతున్నార్న. ఈ క్రమంలో వైసీపీ నేతలు కొత్తరాగం అందుకుంటున్నారు. వల్లభనేని వంశీ అరెస్టుతో ఒక్కొక్కరుగా బయటకు వచ్చి తమకు జ్ఞానోదయం అయిందనట్లుగా మాట్లాడుతున్నారు. అయితే, వైసీపీ నేతలు అందుకున్న కొత్తరాగం వెనుక ఏమైనా వ్యూహం ఉందా? అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. పరిశీలకులు కూడా పక్కా వ్యూహంతోనే వైసీపీ నేతలు కొత్త రాగం అందుకున్నారని విశ్లేషిస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వైసీపీ హయాంలో అవినీతికి పాల్పడిన పార్టీ నేతలపై కేసులు నమోదు చేస్తోంది. మరోవైపు ఐదేళ్ల కాలంలో అధికార మదంతో హద్దులుమీరి మాట్లాడిన వారిపైనా కేసులు నమోదు చేసి జైళ్లకు పంపిస్తోంది. ఈ క్రమంలోనే మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వల్లభనేని వంశీపై పోలీసులు కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. గతంలో గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో వంశీ నిందితుడిగా ఉన్నాడు. ఈ కేసు విచారణ జరుగుతున్న సమయంలోనే ఆయన ముందస్తు బెయిల్ కోసం హైకోర్టు పిటీషన్ దాఖలు చేశారు. టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో కంప్యూటర్ ఆపరేటర్ సత్యవర్ధన్ ఫిర్యాదుదారుడిగా ఉన్నాడు. అయితే, సత్యవర్ధన్ ను కిడ్నాప్ చేసి బెదిరింపులకు గురిచేయడంతో తనకు టీడీపీ కార్యాలయంపై దాడి కేసుకు ఎలాంటి సంబంధం లేదని ఇటీవల కోర్టులో చెప్పించారు. ఆ తరువాత సత్యవర్ధన్ కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు అసలు విషయంపై కూపీలాగగా.. సత్యవర్ధన్ ను కిడ్నాప్ చేసి, బెదిరించి అలా చెప్పించారని పోలీసులు గుర్తించారు. దీంతో సత్యవర్ధన్ ఎస్సీ కులానికి చెందిన వ్యక్తి కావడంతో కిడ్నాప్ కేసు కింద వంశీతో పాటు మరికొందరిపై అట్రాసిటీ కేసును నమోదు చేసిన పోలీసులు.. వల్లభనేని వంశీని అరెస్టు చేశారు. కోర్టు ఆయనకు 14రోజులు రిమాండ్ విధించింది. దీంతో వంశీతో పాటు మరో ఇద్దరిని పోలీసులు విజయవాడలోని జిల్లా జైలుకు తరలించారు. వంశీని తమ కస్టడీలోకి తీసుకొని పోలీసులు విచారించనున్నారు. ఈ ఘటన తరువాత వైసీపీ నేతల్లో భిన్నాభిప్రాయాలు వినిపిస్తున్నాయి. కొందరు వంశీకి మద్దతుగా మాట్లాడుతుండగా.. మరికొందరు వంశీని పార్టీనుంచి బహిష్కరించాలన్న వాదనను తెరపైకి తెస్తున్నారు.గత ఎన్నికల్లో వైసీపీ ఓటమి తరువాత ఆ పార్టీకి చెందిన పలువురు నేతలు వల్లభనేని వంశీ, కొడాలి నాని, రోజా వంటి నేతల తీరుతోనే వైసీపీ ఓటమి పాలైందని పలు సందర్భాల్లో చెప్పుకొచ్చారు. గతంలో మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి సైతం ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. చంద్రబాబు సతీమణి భువనేశ్వరి టార్గెట్‌గా తమ పార్టీ నేతలు చేసిన కామెంట్స్‌ను..టీడీపీ అస్త్రంగా మల్చుకుందని కేతిరెడ్డి గతంలో కుండబద్దలు కొట్టినట్లు చెప్పారు. చంద్రబాబు కంటతడి పెట్టుకోవడంతో ఆ ఇష్యూను సానుభూతిగా మల్చుకోవడంలో కూటమి సక్సెస్ అయిందని కేతిరెడ్డి చెప్పుకొచ్చారు. ప్రస్తుతం వల్లభనేని వంశీ అరెస్టు తరువాత కొందరు వైసీపీ నేతలు వంశీ, కొండాలి నాని, రోజా మాట తీరు వల్లనే ఓడిపోయామని బహిరంగంగా చెబుతున్నారు. మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వాసుపల్లి గణేష్ అయితే.. తమ పార్టీ నేతలు ప్రత్యర్థులను వ్యక్తిగతంగా టార్గెట్ చేయడం వల్లే గత ఎన్నికల్లో ఓడిపోయామని చెప్పారు. విజయసాయిరెడ్డి మాదిరిగా వల్లభనేని వంశీ, కొడాలి నాని కూడా పార్టీని వీడి వెళ్లిపోతే మంచిదన్నట్లుగా ఆయన

# ఏపీ జల దోపిడీ!



హైదరాబాద్,ఉమ్మడి ప్రాజెక్టుల నుంచి జలాలను మళ్లించుకుంటున్న ఫలితంగా శ్రీశైలం, నాగార్జునసాగర్ రిజర్వాయర్లలో నీటినిల్వలు అడుగంటుతున్నాయి. ఇదే పరిస్థితి కొనసాగితే మందు వేసవికి ముందే ప్రాజెక్టులు ఖాళీ అయ్యి, తెలంగాణకు తీరని నష్టం వాటిల్లనుంది. కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు సైతం ఏపీని నిలువరించకుండా మీనమేషాలు లెక్కిస్తోంది. ఈ ఏడాది త్రిసభ్య కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేయలేదు. ఇంత తటి విపత్కర పరిస్థితి నెలకొన్నా తెలంగాణ సర్కార్ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నది. సామర్థ్యం మేరకు సైతం నీటిని వినియోగించకుండా చేష్టలుడిగి చూస్తున్నారు. బోర్డును నిలదీయకుండా, ఏపీని నిలువరించకుండా చేతులెత్తేసింది. కృష్ణా నదీ జలాల్లో ఏపీ తాత్కాలిక కోట 512 టీఎంసీలు. కానీ, ఇప్పటికే 646 టీఎంసీలను మళ్లించుకుంది. జనవరి 21వ తేదీ వరకు 590 టీఎంసీలను తరలించుకుపోగా, గత 25 రోజుల్లోనే 60 టీఎంసీలను మళ్లించుకుంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. రోజుకు దాదాపు 2 టీఎంసీలకు మించి జలాలను ఏపీ మళ్లిస్తున్నది. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఒక్క పోతిరెడ్డిపాడు ద్వారానే ఎనిమిది నెలల్లో 240 టీఎంసీలకుపైగా పెన్నా బేసిన్‌కు తరలించబడింది. పెన్నా బేసిన్‌లో దాదాపు 350 టీఎంసీలను ఇప్పటికే నిల్వ చేసింది. , హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్, జీఎన్‌ఎస్‌ఎస్, ముచ్చుమర్రి, మల్యాల తదితర వాటి ద్వారా కూడా జలాలను ఎత్తివేశారు. దిగువన నాగార్జునసాగర్ వద్ద కుడికాలువ, పంప్‌హౌజ్ ద్వారా కూడా కృష్ణా జలాలను ఏపీ నిరంతరాయంగా తరలిస్తూనే ఉన్నది. మొత్తంగా ఈ ఏడాది ఇప్పటివరకు 646 టీఎంసీలకుపైగా జలాలను ఏపీకి తరలించినట్లు అధికారికంగా వెల్లడిస్తున్నారు. మళ్లిస్తున్న జలాలకు సంబంధించిన లెక్కలను కూడా ఖచ్చితంగా వెల్లడించని దుస్థితి నెలకొంది. నీటి వివరాలను కూడా సరిగా నమోదు చేయడం లేదు.

వేసవికి ముందే రిజర్వాయర్లు ఖాళీ!

ఈ వర్షాలు సమృద్ధిగా కురిశాయి. కృష్ణా బేసిన్‌లోని ప్రాజెక్టులన్నీ పొంగిపొర్లాయి. అక్టోబర్ 25 నాటికి శ్రీశైలం రిజర్వాయర్ 215 టీసీలతో కళకళలాడింది. కానీ, ప్రస్తుతం వేసవి రాకముందే పరిస్థితి తారుమారవుతోంది. శ్రీశైలం, నాగార్జునసాగర్ రిజర్వాయర్లలో నీటినిల్వలు అడుగంటిపోయాయి.

ఇప్పటికే శ్రీశైలం రిజర్వాయర్‌ను ఏపీ సర్కార్ ఖాళీ చేసింది. శ్రీశైలంలో ప్రస్తుతం 82 టీంలు ఉన్నాయి. ఇందులో డెడ్‌స్టోరేజీ కింద 54 టీఎంసీలను తీస్తే, ఇక అక్కడ ఉన్నవి 28 టీఎంసీలే. రిజర్వాయర్‌పై ఉమ్మడి మహబూబ్‌నగర్‌తోపాటు మొత్తం ఏడు జిల్లాలకు సాగునీరు అందించాల్సి ఉంది.యాసంగి అవసరాలను కూడా తీర్చాల్సి ఉన్నది. నాగార్జునసాగర్‌లోనూ ప్రస్తుతం 180 టీఎంసీలే ఉన్నాయి. ఇందులో డెడ్‌స్టోరేజీ కింద 131 టీకాలు మినహాయిస్తే అక్కడ నిండా 50 టీకాలు కూడా లేవు. ఈ విధంగా రెండు రిజర్వాయర్లలో 78 టీకాలు కలిపి కూడా లేవు. మరోవైపు సాగర్ ఎడమ కాలువ కింద 6.5 లక్షల ఆయకట్టుతోపాటు హైదరాబాద్‌తో సహా ఇతర జిల్లాల అవసరాలు తీర్చాల్సి ఉంది. సాగర్ కుడి కాలువ నుంచి ఏపీ గత మూడు నెలలుగా రోజుకు 10 వేల క్యూసెక్కులను నిరంతరాయంగా తరలిస్తోంది. ఈ ఏడాది పొంగిన కృష్ణమ్మను ఏపీ అడ్డంగా మళ్లించుకుంది.

## జనార్ధన్‌రావు హత్య కేసులో కొనసాగుతున్న విచారణ

హైదరాబాద్,పారిశ్రామికవేత్త వెలమాటి చంద్రశేఖర్ జనార్ధన్ రావు హత్య కేసులో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ప్రస్తుతం పోలీసుల కస్టడీలో ఉన్న కీర్తి తేజను రెండో రోజు పంజాగుట్ట పోలీసులు విచారిస్తున్నారు. తాత జనార్ధన్ రావును 72 సార్లు కత్తితో పొడిచి హత్య చేశాడు నిందితుడు. మొదటిరోజు విచారణలో భాగంగా పోలీసులకు కీర్తి తేజ సహకరించలేదని తెలుస్తోంది. హత్యకు దారి తీసిన పరిస్థితులపై పోలీసులు ఎంత ప్రశ్నించినా నోరు మెదపలేదని సమాచారం. ఈరోజు ఘటనాస్థలికి తీసుకుని వెళ్లి సీన్ రీ కన్‌స్ట్రక్షన్ చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. రెండో రోజు విచారణలో భాగంగా కీలక విషయాలు వెలుగు చూసే అవకాశం ఉన్నట్లు సమాచారం. మొదటి రోజు విచారణలో కీర్తి తేజ పోలీసులకు సహకరించకపోవడం, డొంకతిరుగుడు సమాధానాలు చెప్పినట్లు తెలుస్తోంది. హత్యకు దారి తీసిన పరిస్థితులపై కీర్తి తేజ నోరువిప్పని పరిస్థితి. ఎక్కడైతే తాత జనార్ధన్ రావును అతికిరాతకంగా దాదాపు 72సార్లు కత్తితో పొడిచి హత్య చేశాడో ఆ ప్రాంతంలో నిందితుడు కీర్తి తేజను తీసుకెళ్లి సీన్ రీకన్‌స్ట్రక్సన్ చేసే అవకాశం ఉంది. అయితే అమెరికాలో ఉన్న సమయంలో కీర్తి తేజ డ్రగ్స్‌కు బానిసయ్యారని, హైదరాబాద్‌కు వచ్చిన తర్వాత తల్లి డిఅడిక్షన్ సెంటర్‌కు తీసుకెళ్లి అతడికి కౌన్సిలింగ్ ఇప్పించినప్పటికీ తీరు మారలేదు. అయితే ఇక్కడ కూడా డ్రగ్స్‌కు అలవాటు పడ్డాడా, మద్యం మత్తులో కిరాతకానికి ఒడిగట్టాడా అనే అంశాలపై పూర్తి స్థాయిలో విచారణ జరపనున్నారు పోలీసులు. ఇప్పటికే కీర్తి తేజకు సంబంధించిన కుటుంబసభ్యుల స్టేట్‌మెంట్‌లను కూడా రికార్డు చేశారు. వారిచ్చిన ఫిర్యాదుపై పూర్తి స్థాయిలో విచారణ చేస్తున్నారు. శనివారం సీన్ రీకన్‌స్ట్రక్షన్ తర్వాత మరిన్ని విషయాలు బయటపడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కాగా.. ప్రముఖ పారిశ్రామికవేత్త జనార్ధన్ రావు.. సొంత మనవడి చేతిలోనే అతి దారుణంగా హత్యకు గురవడం రాష్ట్రంలో సంచలనం సృష్టించింది. వెల్జాన్ గ్రూపు సంస్థల అధినేత అయిన జనార్ధన్ రావును మనవడు కీర్తి తేజ దారుణంగా 72సార్లు కత్తితో పొడిచి హత్య చేశాడు. ఆస్తి గొడవల కారణంగానే హత్య జరిగినట్లు తెలుస్తోంది. అయితే ఇటీవల కంపెనీలో డైరెక్టర్ పోస్టును ఓ మనవడికి ఇచ్చారు జనార్ధన్. తనకు కూడా డైరెక్టర్ పోస్టు కావాలని కీర్తితేజ పట్టుబట్టగా అందుకు ఆయన నిరాకరించాడు. కీర్తి తేజ ఉన్న చెడు వ్యసనాల కారణంగా డైరెక్టర్ పోస్టు ఇచ్చేందుకు జనార్ధన్ రావు అంగీకరించలేదు. దీంతో కోపంతో రగిలిపోయిన కీర్తి తేజ తాత అని చూడకుండా జనార్ధన్ రావు కత్తితో దాదాపు 72 సార్లు పొడిచాడు.. అంతేకాకుండా అడ్డుగా వచ్చిన తల్లిపై కూడా 12సార్లు కత్తితో దాడి చేశాడు. వెంటనే కుటుంబసభ్యులు అక్కడకు చేరుకుని అప్పటికే తీవ్రంగా గాయపడిన జనార్ధన్ రావు మృతిచెందగా.. గాయాలపాలైన తల్లిని ఆస్పత్రికి తరలించారు కుటుంబసభ్యులు. హత్య అనంతరం పారిపోయిన కీర్తి తేజను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు.

## డిమాండ్ తగ్గట్టుగా బీర్ల ఉత్పత్తి..

హైదరాబాద్, రాష్ట్రంలో మద్యం అమ్మకాల జోరు ఊపందుకుంది. రోజురోజుకూ ఎండలు మండిపోతున్నాయి. మరోవైపు పెళ్లిళ్లు, శుభకార్యాల సీజన్.. దీంతో రాష్ట్రంలో బీర్ల అమ్మకాలు పెరిగినట్లు ఎక్సైజ్ శాఖ వర్గాలు చెబుతున్నాయి. ఈమేరకు డిమాండ్ కు తగ్గట్లు బీర్ల కంపెనీలు ఉత్పత్తిని పెంచేశాయి. డిమాండ్ కు తగ్గట్లు సరఫరా చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నాయి. రాష్ట్రంలో మొత్తం 13 సంస్థలు బీర్లను తయారు చేస్తుండగా.. నాలుగు కంపెనీల్లో మూడు షిఫ్టుల్లోనూ తయారీని వేగవంతం చేశారు. ఒక్కో కంపెనీ రోజుకు 2 లక్షల బీర్లను తయారు చేసి డిపోలకు సరఫరా చేసేలా ప్రణాళికలు వేసుకున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో ఎక్కువశాతం బీర్లు తయారు చేసే కంపెనీ యునైటెడ్ బ్రూవరీస్ లిమిటెడ్. అయితే ఈ కంపెనీ సహా మొత్తం 13 కంపెనీలు రోజుకు సగటున 1.5 లక్షల నుంచి 2 లక్షల కాటన్ల బీర్లను డిపోలకు సప్లయ్ చేసే విధంగా ఏర్పాట్లు చేసుకుంటున్నాయి. ఈ మేరకు రాష్ట్ర ఎక్సైజ్ శాఖ నుంచి అనుమతులు తీసుకున్నాయి. సంబంధిత రుసుములు కూడా చెల్లించాయి. సాధారణ రోజుల్లో రోజుకు రెండు షిఫ్టుల్లో మాత్రమే బీర్లను తయారీ చేస్తుంటారు. అయితే ప్రస్తుతం డిమాండ్ పెరిగింది. దీంతో మూడు షిఫ్టుల్లో పనులు నిర్వహిస్తున్నాయి. వీటిలో కింగ్‌ఫిషర్ సహా వివిధ బ్రాండ్లకు చెందిన బీర్లు సప్లయ్ అవుతున్నాయి. ఇలా ఆయా కంపెనీల నుంచి ప్రతి రోజు సగటున లక్షన్నర కాటన్ల బీర్లు 19 డిపోలకు చేరుతున్నాయి. మరోవైపు ఇటీవల బీర్ల ధరలను 15 నుంచి 20శాతానికి పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. పెరిగిన మద్యం ధరలు ఈనెల 11 నుంచే అమల్లోకి వచ్చాయి. ధరల పెంపు వల్ల ఏడాదికి రూ.2వేల కోట్లు ఆదాయం వస్తుందని ప్రభుత్వం భావిస్తోంది.

## 42 లక్షల మందికి బోర్డు పరీక్షలు..

హైదరాబాద్, సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ దేశవ్యాప్తంగా 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి పదో తరగతి, 12వ తరగతి పరీక్షలు ఫిబ్రవరి 15న నుంచి ప్రారంభమయ్యాయి. మొత్తం 42 లక్షల మంది విద్యార్థులు ఈ పరీక్షలు రాస్తున్నారు. భారత్ సహా 27 దేశాల్లో ఈ పరీక్షలు జరుగుతున్నాయి. పదో తరగతి పరీక్షలు మార్చి 18వ తేదీ వరకు, 12వ తరగతి పరీక్షలు ఏప్రిల్ 4 వరకు జరగనున్నాయి. తొలిరోజు పదో తరగతి ఇంగ్లిష్ సబ్జెక్టు, 12వ తరగతికి ఆంత్రప్రెన్యూర్‌షిప్ సబ్జెక్టుల పరీక్షలు జరిగాయి. నేటి నుంచి ఆయా తేదీల్లో ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయి. ఇక తెలుగు రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరవుతున్నారు. తెలంగాణ నుంచి పదో తరగతి విద్యార్థులు సుమారు 50 వేల మంది, 12వ తరగతి విద్యార్థులు దాదాపు 10 వేల మంది పరీక్షలకుపైగా విద్యార్థులు హాజరుకానున్నారు. వీరిలో 80 శాతం మంది విద్యార్థులు గ్రేటర్ హైదరాబాద్‌లోనే ఉన్నారు. మరోవైపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి పదో తరగతి విద్యార్థులు దాదాపు 40 వేలు, 12వ తరగతి విద్యార్థులు 12 వేల మంది వరకు ఉన్నారు. కాగా ఇప్పటికే సీబీఎస్సీప్రాక్టికల్ పరీక్షలు జనవరిలో ముగియగా.. 10వ తరగతి, 12వ తరగతికి సంబంధించిన థియరీ పరీక్షలు ఫిబ్రవరి 15 నుంచి ప్రారంభమయ్యాయి. ప్రాక్టికల్/ప్రాజెక్ట్/ఇంటర్నల్ అసెస్‌మెంట్‌కు సంబంధించి మార్కులను అప్‌లోడ్ చేసేటప్పుడు పాఠశాలలు కొన్నిసార్లు తప్పులు చేస్తున్నాయని, ఈ సారి ఈ విధమైన తప్పులు చోటు చేసుకోకుండా.. ఆయా పాఠశాలలకు ప్రాక్టికల్, ప్రాజెక్ట్, అంతర్గత మూల్యాంకనం, థియరీ పరీక్షలను సజావుగా నిర్వహించడంలో సహాయపడటానికి సబ్జెక్టుల జాబితా సమాచారం వివరాలను కూడా బోర్డు ఇప్పటికే వెల్లడించిన సంగతి తెలిసిందే. కామన్ మేనేజ్‌మెంట్ అడ్మిషన్ టెస్టు (సీమ్యాట్) 2025 తుది ఫలితాలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీయే) విడుదల చేసింది. మొత్తం 74,012 అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా 63,145 అంటే 85.32 శాతం మంది పరీక్షకు హాజరయ్యారు. జనవరి 31వ తేదీన ప్రాథమిక కీ విడుదలైంది. జనవరి 2 వరకు అభ్యంతరాలు స్వీకరించింది. పరీక్ష రాసిన అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్‌లో అప్లికేషన్ నెంబరు, పుట్టిన తేదీ వివరాలు నమోదు చేసి స్కోర్ కార్డును డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. దేశవ్యాప్తంగా జనవరి 25న 107 నగరాల్లో రెండు షిఫ్టుల్లో ఆన్‌లైన్ విధానంలో ఈ పరీక్ష జరిగిన సంగతి తెలిసిందే.

# బలపడిన మైత్రీబంధం!



న్యూఢిల్లీ,ఎవరి అంచనాలకూ అందని తన ఆచరణతో, మాటలతో దిగ్భ్రమపరిచే డోనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్ష పదవి స్వీకరించి నెల్లాళ్లు కాకుండానే ప్రధాని నరేంద్ర మోదీ ఆ దేశాన్ని సందర్శించారు. మోదీ రెండు రోజుల అమెరికా పర్యటనపై మన దేశంలో మాత్రమే కాదు, అనేక దేశాల అధినేతలు సైతం ఎంతో ఉత్కంఠ కనబరిచారు. అందుకు కారణం ఉంది. వేరే దేశాలు తమ ఉత్పత్తులపైఎంత సుంకం విధిస్తాయో తామూ వారి ఉత్పత్తులపై అదే స్థాయిలో ప్రతిచర్యాత్మక సుంకం వసూలు చేస్తామని ట్రంప్ చెబుతున్నారు. అదే అమలైతే అన్ని దేశాల వ్యాపార, వాణిజ్యాలుతీవ్రంగా ప్రభావితమవుతాయి. ట్రంప్ తొలి ఏలుబడిలో ఆయనతో మోదీకున్న సాన్నిహిత్యం ఎవరికీ తెలి యనిది కాదు. చర్చల్లో ఆయన సుంకాల విషయంలో ట్రంప్‌ను ఒప్పిస్తే, తాము కూడా భారత్ కిచ్చిన వెసులుబాట్లను చూపి గండం నుంచి గట్టెక్కవచ్చని వారి ఆశ. ప్రమాణస్వీకారం చేసింది మొదలుకొని సన్నిహిత మిత్రులా... 'నువ్వా నేనా' అని పోటీపడే ప్రత్యర్థులా అనే విచక్షణ లేకుండా అందరికీ సుంకాల వడ్డింపు తప్పదని ఆయన హెచ్చరిస్తున్నారు. అయితే ఈ అంశంపై ఇరుదేశాల మధ్యా అధికారుల స్థాయి చర్చలు జరిగితే గానీ స్పష్టత రాదు. అధినేతలిద్దరూ నాలుగు గంటల సుదీర్ఘ చర్చల అనంతరం నిర్వహించిన మీడియా సమావేశం గమనిస్తే వారిద్దరి మధ్యా గతం మాదిరే సౌహార్ద సంబంధాలున్నాయని అర్థమవుతుంది. మోదీ 'చాలా ప్రత్యేకమైన వ్యక్తి' అని అభివర్ణించటంతో పాటు 2020లో భార్యాసమేతంగా భారత్ వెళ్లినప్పుడు ఆయన ఇచ్చిన ఆతిథ్యం మరువలేనని ట్రంప్ అన్నారు.మోదీ సైతం 'మీతో ఉన్న అతి గొప్ప స్నేహబంధాన్ని ఇప్పటికీ మా ప్రజలు గుర్తు చేసుకుంటార'ని చెప్పారు. బైడెన్ హయాంలో రెండు దేశాల సంబంధాలకూ నష్టం కలిగే రీతిలో అవాంఛనీయ పరిణామాలు చోటు చేసుకున్నాయని ట్రంప్ అనటం గమనించదగ్గది. అయితే మోదీ పర్యటనకు కొన్ని గంటల ముందే సుంకాల పెంపుదల ఉత్తర్వులపై ట్రంప్ సంతకం చేశారు. దీన్నిబట్టే అంచనాలకు దొరకని ట్రంప్ మనస్తత్వాన్ని గ్రహించవచ్చు. ప్రతిచర్యాత్మక సుంకాలపై ట్రంప్ అభీష్టం నెరవేరితే సంపన్న రాజ్యాల మధ్య అవగాహన ఫలితంగా దాదాపు 80 ఏళ్ల నుంచి ప్రపంచ వ్యాపార, వాణిజ్యాల్లో కొనసాగుతూ వస్తున్న విధానాలకు తిలోదకాలిచ్చినట్టవుతుంది. మధ్యలో ప్రపంచ దేశాల మధ్య సుంకాలు, వాణిజ్యాలపై కుదిరిన గాట్ ఒప్పందం, అటు తర్వాత ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీవో) నిబంధనల కింద వర్ధమాన దేశాలకు సుంకాల విషయంలో వెసులుబాట్లు లభించాయి. ఫలితంగా వాటి ఉత్పత్తులపై సంపన్న దేశాల్లో తక్కువ సుంకాలున్నాయి. అదే సమయంలో సంపన్న దేశాల ఉత్పత్తులపై వర్ధమాన దేశాలు అధిక సుంకాలు విధించగలిగాయి. ఇందువల్ల అమెరికా, ఇతర సంపన్న దేశాలకు కలిగిన నష్టమేమీ లేదు. ఎందుకంటే ఆ దేశాల కంపెనీలకు పరిశ్రమల స్థాపన కోసం నామమాత్ర ధరకు భూములు, అనేక ఇతర సదుపాయాలు లభించాయి. వాటి యుద్ధ విమానాలు, డ్రోన్‌లు, ఇతరేతర రక్షణ ఉత్పత్తులు వర్ధమాన దేశాలు కొనుగోలు చేస్తున్నాయి. ఒకచోట కనిపించే లోటు మరోచోట భర్తీ అవుతోంది. వాటి వ్యాపార వాణిజ్యాలు వందల రెట్లు పెరుగుతున్నాయి. కానీ ట్రంప్‌కు ఇవేం పట్టవు. అమెరికాలోని సంపన్న రైతులకు భారీ సబ్సిడీలిస్తున్న కారణంగా వారి సాగు ఉత్పత్తులు కారుచౌకగా ఉంటాయి. ఆ ఉత్పత్తులు భారత్ మార్కెట్‌లో అడుగుపెడితే మన ఉత్పత్తు లకు గిరాకీ పడిపోతుంది. అందువల్ల రైతులు తీవ్రంగా నష్టపోతారు. ట్రంప్ తరచు చెప్పే అత్యంత ఖరీదైన హార్లీ%-%డేవిడ్ సన్ బైక్‌కి కూడా ఇది వర్తిస్తుంది. చవగ్గా లభించే విదేశీ ఆహారోత్పత్తులూ, విలాసవంతమైన వస్తువులూ కొనడానికి జనం ఎగబడితే మన విదేశీ మారకద్రవ్యమూ కరిగిపో తుంది. మన ఆర్థిక వ్యవస్థను కుంగదీస్తుంది. కనుకనే మనం భారీ సుంకాలు విధించాల్సి వస్తుంది.సుంకాల సంగతలా వుంచితే ఇరు దేశాలకూ అనేక అంశాల్లో భావసారూప్యత ఉంది. ఉమ్మడి లక్ష్యాలున్నాయి. ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న ఉగ్రవాదాన్ని అదుపు చేయటం, చైనా దుందు డుకు పోకడలను నియంత్రించటం అందులో ముఖ్యమైనవి. మన దేశం నుంచి చట్టవిరుద్ధంగా 7,25,000 మంది అమెరికాకు వలస పోయారని గణాంకాలు చెబుతున్నాయి. వీరందరినీ వెనక్కి పంపితే తమకు అభ్యంతరం లేదని మోదీ అమెరికాకు స్పష్టంగా చెప్పారు. ఇక మన ప్రయోజ నాలకు ఎంతగానో తోడ్పడే ఇరాన్‌లోని చాబహార్ పోర్టుతో తెగతెంపులు చేసుకోవాలని ట్రంప్ పట్టుబడుతున్నారు. పాకిస్తాన్‌తో ప్రమేయం లేకుండా అఫ్గాన్‌కు చేరడానికి, పశ్చిమాసియా దేశా లతో వాణిజ్యం నెరపడానికి దోహదపడుతుందని చాబహార్ పోర్టు నిర్మాణంలో మన దేశం భారీగా పెట్టుబడులు పెట్టింది. ఇరాన్ తమ శత్రువు గనుక ఆ పోర్టును వదులుకోవాలని ట్రంప్ చెబుతున్నారు. ఇన్నాళ్లుగా భారత్‌కి స్తున్న మినహాయింపు రద్దు చేశారు. ఇదెక్కడి న్యాయం! మోదీ పర్యటన వల్ల అమెరికా తయారీ ఎఫ్-35 ఫైటర్ జెట్ విమానాల కొనుగోలు, చమురు, సహజవాయు కొనుగోళ్లు, కృత్రిమ మేధ, ఇతర సాంకేతికతలు, అంతరిక్ష అన్వేషణ, అణు ఇంధనం వగైరా అంశాల్లో సహకారం పెంపుపై అవగాహన కుదిరింది. పరస్పర ప్రయోజనకరంగా ఒప్పందాలు కుదుర్చుకోవాలనుకోవటం, ఇరు దేశాల మధ్య వాణిజ్యం మరింత పెరగనుండటం బల పడుతున్న మైత్రీబంధానికి చిహ్నం. అయితే అసంబద్ధమైన సుంకాలతో, అడ్డగోలు విధానాలతో ఈ బంధాన్ని దెబ్బ తీయరాదని అమెరికా గ్రహించాలి. మోదీ పర్యటన అందుకు దోహదపడాలని అందరూ కోరుకుంటారు.

## ఢిల్లీ తొక్కిసలాట ఘటనలో రైల్వే శాఖ తీరుపై విమర్శలు...



న్యూఢిల్లీ,న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌లో శనివారం రాత్రి జరిగిన తొక్కిసలాటలో వారి సంఖ్య 18కి చేరింది. వీరిలో 14 మంది మహిళలు, నలుగురు పిల్లలు ఉండగా.. 10 మంది ఏండ్ల లోపు ఇద్దరు ఉన్నారు. డజను మందికి పైగా ప్రయాణికులు గాయపడగా, వారికి లోక్‌నాయక్ జయప్రకాశ్ హాస్పిటల్‌లో చికిత్స అందించారు. లెక్కకు మించి టికెట్ల విక్రయం, రైల్వే శాఖ అనౌన్స్‌మెంట్‌లో గందరగోళమే ఈ తొక్కిసలాటకు ప్రధాన కారణంగా కన్పిస్తోంది. ఈ ప్రమాదంలో రైల్వే శాఖ నిర్లక్ష్యం స్పష్టంగా కన్పిస్తోంది. ప్రయాగ్‌రాజ్ వెళ్లే రైళ్లను ఒకే సమయంలో పెట్టడం, వేలాది మందితో ప్లాట్‌ఫాం కిక్కిరిసినా తగిన భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేయకపోవడం, జరిగిన మరునా ఆదివారం కూడా స్టేషన్‌లో అవే పరిస్థితులు కన్పించడం ఆ శాఖడైన వైఫల్యాన్ని స్పష్టంగా ఎత్తిచూపుతున్నాయి.

### రైళ్ల పేర్లు ఒకేలా ఉండటం వల్లే

ప్రయాగ్ రాజ్ ఎక్స్‌ప్రెస్, ప్రయాగ్‌రాజ్ స్పెషల్ రైళ్ల పేర్లు రెండూ ఒకేలా ఉండటమే ప్రమాదానికి కారణమని ప్రత్యక్ష సాక్షులు కొందరు తెలిపారు. శనివారం రాత్రి 9.45 గంటల ప్రాంతంలో ప్లాట్‌ఫారం 14 ప్రయాగ్‌రాజ్ ఎక్స్‌ప్రెస్ ఉంది. అదే సమయంలో ప్రయాగ్‌రాజ్ స్పెషల్ రైలు 12వ నంబర్ ప్లాట్‌ఫాంపైకి వస్తున్నట్టు అనౌన్స్ చేశారు. అయితే ఇప్పటికే 14వ ప్లాట్‌ఫాంపై వేచి చూస్తున్న చాలామంది తాము ఎక్కాల్సింది అందోళనకు గురిచేసింది రైలేమోనని భావించి 12వ నంబర్ పైకి వెళ్లడానికి ఓవర్ బ్రిడ్జి వైపు పరుగులు తీశారు. మరికొందరు జనరల్ టికెట్లు తీసుకున్న వారు సైతం అందులో సీటు దొరుకుతుందేమోనని పరుగులు పెట్టారు.ఈ సందర్భంగా ఏర్పడిన తొక్కిసలాట నుంచి తప్పించుకోవడానికి కొందరు సామాన్లు వదిలి బ్రిడ్జి రేయిలింగ్‌ను ఎక్కగా, చాలా మంది కింద పడ్డారు. వారిని తొక్కుకుంటూ వారు పరుగులు తీయడంతో మృతి చెందారు. ఉత్తర రైల్వే సీపీఆర్వో హిమాన్షు ఉపాధ్యాయ్ కథనం ప్రకారం ఫుట్‌ఓవర్ బ్రిడ్జి పై నుంచి 14,15 ప్లాట్‌ఫాంల పైకి వచ్చే కొందరు ప్రయాణికులు జారి మిగిలిన వారిపై పడడంతో ఏర్పడిన తొక్కిసలాటలో ఈ మరణాలు సంభవించాయని చెప్పారు.

### గంటకు 1500 టికెట్లు

మరికొందరు ప్రయాణికుల కథనం ప్రకారం.. ఒక రైలు సమయానికి బయలుదేరకపోవడం, మరో పక్క గంటకు 1500కు పైగా జనరల్ టికెట్లను అమ్మడంతో ప్లాట్‌ఫామ్‌లపై జనం పేరు పోయింది తీవ్ర గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయని చెప్పారు. అలాగే ప్రయాగ్‌రాజ్ వెళ్లే ప్లాట్‌ఫాంల మార్పు పై తప్పుగా అనౌన్స్‌మెంట్ చేయడంతో ప్రయాణికులు తీవ్ర గందరగోళానికి గురయ్యారు, అది తొక్కిసలాటకు దారితీసింది. తీసిందని అన్నారు. ఈ ఘటనపై విచారణకు రైల్వే శాఖ ఇద్దరు సభ్యులతో ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది.

### రూ.10 లక్షల పరిహారం

ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వం రూ.10 లక్షల నష్టపరిహారాన్ని ప్రకటించింది. అలాగే తీవ్రంగా గాయపడిన వారికి 2.5 లక్షలు, స్వల్పంగా గాయపడిన వారికి లక్ష రూపాయల వంతున పరిహారం ఇవ్వనున్నట్టు.

### రైల్వే మంత్రి రాజీనామా చేయాలి

బాధ్యతలకు బాధ్యత వహిస్తూ రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తన పదవికి రాజీనామా చేసిన ఘటన ప్రతిపక్షాలకు డిమాండ్ చేశాయి. ఒక వేళ ఆయన రాజీనామా చేయకపోతే ఢిల్లీ రైల్వేస్టేషన్ నిర్వహణ లోపానికి బాధ్యత వహిస్తూ పదవి నుంచి తొలగించాలని కాంగ్రెస్ అధికార ప్రతినిధి సుప్రియా శ్రీనేత్. వెల్లువలా వస్తున్న ప్రయాణికుల గురించి రైల్వేకు తెలుసు, అయినా ఆ శాఖ గంటకు 1500 టికెట్లను అమ్మిందని ఆమె అందించింది. చివరి నిమిషంలో ప్లాట్‌ఫాల మార్పు గురించి రైల్వే శాఖ చేసిన ప్రకటన కారణంగానే ఈ తొక్కిసలాట చోటుచేసుకుందని ఆప్ రాజ్యసభ ఎంపీ సంజయ్ సింగ్ ప్రభావతి.మృతుల సంఖ్యను ప్రభుత్వం దాచి పెడుతున్నదని ఆయన అనుకూలంగా. మృతుల కుటుంబాలకు తగిన పరిహారం అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు.

### రోజుకో ప్రమాదం.. అడుగడుగునా నిర్లక్ష్యం

మహా కుంభమేళా లాంటి ఒక మహా ఉత్సవం జరుగుతున్నప్పుడు ప్రభుత్వం పూర్తి అప్రమత్తతతో వ్యవహరించాలి. అడుగడుగునా జాగ్రత్తలు తీసుకుంటూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు, ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలి. కానీ ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాలో తరచూ ప్రమాదాలు జరుగుతుండటం నిర్వహణ లోపాల్ని ఎత్తిచూపుతోంది. నిత్యం ప్రమాదాలు జరుగుతున్నా అధికార బీజేపీ దిద్దుబాటు చర్యలు చేపడుతున్న దాఖలాలు కనిపించడం లేదు. ముఖ్యంగా ట్రాఫిక్ నిర్వహణ, జనసమూహ నిర్వహణలో ఈ వైఫల్యం స్పష్టంగా కన్పిస్తోంది. ఇప్పటివరకు కుంభమేళాలో మూడు తొక్కిసలాట ఘటనలు చోటుచేసుకున్నాయి.జనవరి 29న కుంభమేళాలో అమృత స్నానం సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో 30 మంది మరణించారు, 60 మందికి పైగా గాయపడ్డారు. సంగమ్ నోస్ వద్ద జరిగిన తొక్కిసలాటలో ఒక చిన్నారి సహ ఏడుగురు మరణించారని ఇండియా టుడే అందించారు. ఇక కుంభమేళాలో ఏర్పాటు చేసిన టెంట్లలో ఐదారుసార్లు అగ్నిప్రమాదాలు చోటుచేసుకున్నాయి. కుంభమేళాకు వచ్చే దారుల్లో 300 కి.మీ వరకు ట్రాఫిక్ జామ్ అవుతున్నదంటే ఏర్పాట్లు ఎంత అస్తవ్యస్తంగా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. అలాగే ప్రయాణికుల తాకిడికి తాళలేక ప్రయాగ్‌రాజ్ రైల్వే స్టేషన్ తాత్కాలికంగా మూసివేత, నో ట్రాఫిక్ జోన్‌గా ప్రకటించడం, రోడ్డు మార్గంలో వచ్చే ప్రయాణికులు వాహనాలు దిగి సుమారు 30, 40 కి.మీలు కాలినడకన ప్రయాగ్‌రాజ్‌కు చేరుకోవాల్సిన దుస్థితి ఏర్పడటం.. బీజేపీ ప్రభుత్వ వైఫల్యాలను తేటతెల్లం చేస్తోంది.

### ఆదివారమూ అదే సీన్

న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌లో శనివారం జరిగిన తొక్కిసలాట తర్వాత అయినా ప్రభుత్వం పాఠం నేర్చుకున్నట్టు లేదు. ఆదివారం కూడా స్టేషన్‌లో అలాంటి నిర్లక్ష్య ఘటనలో చోటుచేసుకుంటున్న అధికారులు ప్రేక్షక పాత్ర పోషించారు. పోలీసులు ఆ పరిసరాల్లోనే కన్పించలేదు. ఆదివారం ప్లాట్‌ఫాం 16పైకి బీహార్ సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్ ఎక్కడానికి ప్రయాణికులు ఎగ ప్రకటించారు. టికెట్లు లేని వారు, రిజర్వేషన్ లేని వారు రిజర్వ్‌డ్, ఏసీ బోగీల్లోకి దౌర్జన్యంగా చొరబడి సీట్లను ఆక్రమించారు. రైలులోకి ఎక్కేందుకు తీవ్ర తోపులాటలు జరిగాయి. కొందరు ఎమర్జెన్సీ విండోల నుంచి తమ లగేజీని లోపలికి విసరడం కన్పించింది. ఒక వృద్ధురాలిని ఎమర్జెన్సీ కిటికీ లోంచి లోపలికి పంపడానికి ప్రయత్నించగా, ఆమె అందులో ఇరుక్కుపోయింది. ఘోర ప్రమాదం తర్వాత కూడా ప్రయాగ్‌రాజ్ వెళ్లే ప్రయాణికుల సంఖ్య ఆదివారం కూడా అధికంగానే కన్పించింది.

## ఏప్రిల్ 1 నుంచి కొత్త పింఛన్ విధానం

హైదరాబాద్, కేంద్రం ఏప్రిల్ 1వ తేదీ నుంచి కొత్త పెన్షన్ విధానం అమలుకు కసరత్తు పూర్తి చేసింది. కేంద్ర ప్రభుత్వం ఆమోదంతో ఇక పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు యూపీఎస్ పథకం అమలు కానుంది. ఈ పథకం ఇప్పటికే ఎన్పీఎస్ లో ఉన్న ఉద్యోగులకూ వర్తిస్తుంది. ఇది పాత పెన్షన్ పథకం, జాతీయ పెన్షన్ వ్యవస్థ రెండింటి ప్రయోజనాలను కలిపి యూపీఎస్‌గా రూపకల్పన చేసారు. ఇప్పుడు ఉద్యోగులు దీని నుంచి పెన్షన్ పొందుతున్నారు. యూపీఎస్ అనేది ప్రభుత్వ కొత్త పథకం. జనవరి 24న ప్రభుత్వం యూపీఎస్‌ను అధికారికంగా నోటిఫై చేసింది. ఎన్పీఎస్ కిందకు వచ్చే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఈ యూపీఎస్ పథకం వర్తిస్తుందని అధికారులు స్పష్టం చేసారు. వాజ్‌పేయి హయాంలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఎన్‌పీఎస్‌ను ప్రవేశపెట్టారు. ఈ క్రమంలో పాత పెన్షన్ పథకం, ఎన్పీఎస్ ప్రయోజనాలను కలిపి తాజాగా యూపీఎస్‌గా రూపొందించారు. ఈ పథకంలో భాగంగా ప్రభుత్వ ఉద్యోగులు చివరిగా వారు తీసుకున్న జీతంలో 50% పెన్షన్‌గా అందిస్తుంది. అదే విధంగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు కరువు భత్యం, కుటుంబ పెన్షన్, ఏకమొత్తం చెల్లింపు వంటి ప్రయోజనాలు అందుతాయి. ఎన్పీఎస్ కింద ఉన్న ఉద్యోగులకు సైతం యూపీఎస్ ఎంచుకునే అవకాశం ఉంటుంది. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు కూడా యూపీఎస్ కింద ప్రయోజనాలను అందిస్తారు. యూపీఎస్ కింద ఉద్యోగి మరణించిన తర్వాత, పెన్షన్‌లో 60% అతని కుటుంబానికి కుటుంబ పెన్షన్‌గా ఇస్తారు.

## ఎన్నికల కాక..

హైదరాబాద్,తెలంగాణ రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికలు కాకా రేపుతున్నాయి. రాష్ట్ర ఏర్పాటు తర్వాత రెండు సార్లు అధికారం వెలగబెట్టిన బీఆర్ఎస్ ఈ ఎన్నికల్లో చేతులెత్తేయడంతో.. గ్రాడ్యుయేట్లు, టీచర్ ఎమ్మెల్సీ స్థానాల్లో ప్రధానంగా కాంగ్రెస్, బీజేపీల మధ్య పోరు నెలకొంది. 7 ఉమ్మడి జిల్లాల పరిధిలోని మూడు ఎమ్మెల్సీ స్థానాలకు జరగనున్న ఈ ఎన్నికల్లో ఎవరి స్ట్రాటజీలు వారు, ఎవరి లెక్కలు వారు వేసుకుంటూ ప్రచారం నిర్వహిస్తున్నారు. ఎన్నికల నుంచి బీఆర్ఎస్ ఔట్ అవ్వడంతో పట్టభద్రులు, ఉపాధ్యాయులు కాంగ్రెస్, బీజేపీల్లో ఎవరి వైపు మొగ్గు చూపుతారనేది ఉత్కంఠ రేపుతోంది.ఢిల్లీ ఎన్నికల్లో విజయ ఢంకా మోగించి ఫుల్ జోష్ మీద ఉంది బీజేపీ.. ఢిల్లీ ఫలితాలే రాష్ట్రంలో మూడు ఎమ్మెల్సీ స్థానాలతో పాటు రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీని గెలిపిస్తాయనే ధీమాను వ్యక్తం చేస్తున్నారు రాష్ట్ర బీజేపీ నేతలు. ఢిల్లీ ఎన్నికల ఫలితాలు రాష్ట్ర కాంగ్రెస్‌కు కొంత నిరాశ మిగిల్చినప్పటికి తెలంగాణలో ఆ ప్రభావం ఏ మాత్రం ఉండదనే అంచనా వేస్తున్నాయి అధికార పార్టీ శ్రేణులు. కచ్చితంగా రాష్ట్రంలో ఎమ్మెల్సీ, స్థానిక సంస్థల ఎన్నికలల్లో తమదే పై చేయి అవుతుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు.మరో వైపు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎన్నికలకు దూరమని ప్రకటించింది. ఏ ఈక్వేషన్స్‌తో ఈ నిర్ణయం తీసుకుంది. ఎవరితో ఏ ఒప్పందం చేసుకుంది. పరోక్షంగా ఏ పార్టీకి మద్దతు తెలుపుతుంది. ఇన్ సైడ్‌గా ఎవరికి సహకరిస్తుంది అన్న చర్చ పొలిటికల్ సర్కిల్లో జోరుగా సాగుతోంది. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఇన్‌డైరెక్ట్‌గా బీజేపీకి సహకరించిందన్న ప్రచారం ఉంది. ఫామ్ హౌస్‌లో ఎమ్మెల్యేల కొనుగోలుకు బీజేపీ నడపించిన ఎపిసోడ్ .. తరువాత ఎమ్మెల్సీ కవిత నిందితురాలిగా ఉన్న లిక్కర్ స్కాంలు దేశవ్యాప్తంగా సంచలం సృష్టించాయి. లిక్కర్ స్కాంలో కీలక నిందితురాలిగా ఉన్న కల్వకుంట్ల కవితను బయటకు పడేసేందుకు కేసీఆర్ బీజేపీతో రహస్య ఒప్పందం కుదుర్చుకున్నారన్న ప్రచారం ఉంది.ఫామ్ హౌస్ లో ఎమ్మెల్యేల కొనుగోలు స్కాం, లిక్కర్ స్కామ్ లు అటు బీజేపీ, ఇటు బీఆర్ఎస్ లను రాష్ట్రంలో బానే డ్యామేజ్ చేశాయి. అదీకాక ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో రిమాండ్ ఖైదీగా అయిదు నెలలు తీహార్ జైల్లో ఉండ వచ్చిన కవితకు కేరళ లిక్కర్ బిజనెస్‌లో కూడా పాత్ర ఉందని ఆరోపణలు వస్తున్నాయి. అందులో భాగంగానే రహస్య ఒప్పందం జరిగి బీజేపీని గెలిపించేందుకు ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి బీఆర్ఎస్ దూరమైందనే అనుమానాలు వ్యక్త మవుతున్నాయి.ఇప్పటికే రాష్ట్రంలో బీజేపీ ఎస్సీ, బీసీ ల ఫార్ములా ప్రయోగించాలని చూస్తుంది. ఒకవైపు బీసీ నేత ఆర్ కృష్ణయ్యను , మరోవైపు మాదిగ నేత మందకృష్ణ మాదిగను ముందు పెట్టి రాష్ట్రంలో చక్రం తిప్పడానికి స్కెచ్ గీస్తుంది. అందులో భాగంగానే ఆర్ కృష్ణయ్యకు మరోసారి రాజ్యసభ సభ్యత్వం, మందకృష్ణకు పద్మ అవార్డ్ దక్కాయంటున్నారు. ఇక ఒప్పందం ప్రకారం బీఆర్ఎస్ కనుక బీజేపీతో కలిసిసొస్తే రాష్ట్రంలో కాంగ్రెస్ దూకుడుకు చెక్ పెట్టవచ్చనే అంచనాల్లో బీజేపీ ఉంది. ఆ క్రమంలోనే కేంద్రం కారు పార్టీ స్టీరింగు రిమోట్‌ని తన చేతుల్లో పెట్టుకుందంటున్నారు.ఏదేమైనా ఎమ్మెల్సీ ఎన్నికలకు దూరమని బీఆర్ఎస్ ప్రకటించడంతో .. కచ్చితంగా రాబోయే జనరల్ ఎలెక్షన్స్ నాటికి బీఆర్ఎస్, బీజేపీ ల మధ్య రహస్య ఒప్పందాలు బయట పడతాయన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. గత పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్‌తో కుదిరిన ఒప్పందం కారణంగానే రాష్ట్రంలో బీజేపీ 8 ఎంపీ స్థానాలను గెలుచుకుందని.. ఎవరూ ఊహించని విధంగా బీఆర్ఎస్ ఎనిమిది స్థానాల్లో డిపాజిట్లు కోల్పోయిందన్న టాక్ ఉంది. ఇప్పుడు అదే ఫార్ములాను ఇంప్లిమెంట్ చేస్తున్న బీజేపీ.. బీఆర్ఎస్‌ని పోటీకి దూరం చేసి మూడు ఎమ్మెల్సీ స్థానాలను కైవసం చేసుకునేందుకు భారీ స్కెచ్ వేసిందనే విమర్శలు కాంగ్రెస్, వామపక్షవాద ఉపాధ్యాయ సంఘాల నుంచి వినిపిస్తున్నాయి.ఫామ్ హౌస్ ఎమ్మెల్యేల కొనుగోలు అంశంలో కుట్రలు ఎవరివో, కుతంత్రాలు ఎవరివో కానీ, లిక్కర్ స్కాంలో మాత్రం కూతురు కింగ్ పిన్‌గా దొరికిపోవడంతో కేసీఆర్ జనానికి ముఖం చూపించలేని పరిస్థితుల్లో ఫామ్ హౌస్ కి పరిమితం అయ్యారు.. అంతే కాదు ఫోన్ ట్యాపింగ్ స్కాంలో కల్వకుంట్ల ఫ్యామిలీ అడ్డంగా బుక్ అయ్యే పరిస్థితి ఏర్పడటంతో అందులోంచి బయటపడేందుకు మళ్ళీ లోకల్ సెంటిమెంట్ రగిల్చేందుకు బీజేపీతో జత కట్టాలనే ఆలోచనలో కారు పార్టీ అధినేత ఉన్నట్టు తెలుస్తోంది.బీఆర్ఎస్ ప్రాంతీయ సెంటిమెంట్, బీజేపీ మతతత్వం ఆ రెండింటితో పాటు అటు బీసీ, ఇటు ఎస్సీ ఈక్వేషన్స్ కలిసొస్తే తెలంగాణలో అధికారంలోకి రావొచ్చని కమలనాథులు భావిస్తున్నట్లు చెప్తున్నారు. అందులో భాగంగానే బీఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి దూరమని ప్రకటించి, బీజేపీకి మద్దతు తెలపడానికి ఫిక్స్ అయిందంట. కచ్చితంగా బీజేపీ అభ్యర్థులకే ఓట్లు వేయాలని, ఎట్టి పరిస్థితుల్లో కాంగ్రెస్‌ని గెలవనీయ కూడదని పార్టీ శ్రేణులను గులాబీ పెద్దలు గైడ్ చేస్తున్నారంట.ఎవరు కాదన్న అవునన్నా గ్రాడ్యుయేట్లు, టీచర్లలో బీఆర్ఎస్‌పై తీవ్ర వ్యతిరేకత ఉందనేది వాస్తవం. రెండు సార్లు రాజ్యాధికారం చెలాయించిన గులాబీ బాస్.. ఉద్యోగాల నోటిఫికేషన్లు ఇవ్వకుండా గ్రాడ్యుయేట్లను ఇబ్బంది పెట్టారు.

### ఘనంగా కొనసాగుతున్న సమతా కుంభ్ ఉత్సవాలు

హైదరాబాద్, ఆధ్యాత్మిక నగరిగా భాసిల్లుతున్న రంగారెడ్డి జిల్లా ముచ్చింతల్‌లోని శ్రీ రామానుజక్షేత్రంలో సమతా కుంభ్ 2025 ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. శ్రీశ్రీశ్రీ త్రిదండి చినజీయర్ స్వామి పర్యవేక్షణలో జరుగుతున్న ఈ ఉత్సవాల్లో వేలాది మంది భక్తులు పాల్గొంటున్నారు. సమతాకుంభ్ తృతీయ వార్షికోత్సవం సందర్భంగా ఆరో రోజు ఉదయం సుప్రభాత గోష్ఠితో పూజా కార్యక్రమాలు మొదలయ్యాయి. చినజీయర్‌స్వామి మార్గనిర్దేశంలో అందరూ ధ్యాన పద్ధతిని నేర్చుకున్నారు.

# కేసీఆర్ కొత్త ఫార్ములా.. 19న భేటీ అందుకేనా?




హైదరాబాద్,బీఆర్ఎస్ కొత్త ప్లానేంటి? ఫిబ్రవరి 19న జరగనున్న పార్టీ సమావేశం ఎజెండా ఏంటి? పార్టీలో ఉండే నేతలు ఎవరు తెలుసుకోవడానికేనా? ఈ భేటీ తర్వాత కారు పార్టీకి క్లియర్ పిక్చర్ వస్తుందా? దాదాపు మూడు లేదా నాలుగు అంశాలు సిద్ధం చేశారా? రాబోయే రోజుల్లో పార్టీ అజెండాను ఆవిష్కరించనున్నారా? అవుననే సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి.

యాక్టివ్ రాజకీయాల్లోకి కేసీఆర్

అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఓటమి తర్వాత ప్రత్యక్ష రాజకీయాలకు దూరమయ్యారు బీఆర్ఎస్ చీఫ్, మాజీ సీఎం కేసీఆర్. ఆ తర్వాత ఫామ్ హౌస్‌కు ఆయన పరిమిత మయ్యారు. ఎవరైనా నేతలు, కార్యకర్తలు వస్తే వారితో కాసేపు ముచ్చటిస్తున్నారు. గడిచిన ఏడాది కాలంగా పార్టీ ఆఫీసుకు సైతం దూరమైన సందర్భాలు లేకపోలేదు. పార్టీ వ్యవహారాలకు దూరంగా ఉండడంతో కేసీఆర్ పనైపోయిందనే చర్చ జరుగుతోంది. కనీసం అసెంబ్లీకి కేసీఆర్ వచ్చి ప్రజా సమస్యలు ప్రస్తావించాలని సీఎం రేవంత్ రెడ్డి పదేపదే చెప్పినప్పటికీ బయటకు రాలేదు.

మీటింగ్ అజెండా?

ఫిబ్రవరి 19 నాటికి బీఆర్ఎస్ ఏర్పడి 25 ఏళ్లు పూర్తి కానుంది. ఈ క్రమంలో పార్టీ సిల్వర్ జూబ్లీవేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ప్లాన్ చేస్తోంది ఆ పార్టీ. ఈ క్రమంలో అదే రోజు మాజీ సీఎం కేసీఆర్ సమావేశానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. దీనికితోడు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఏర్పడి ఏడాది పూర్తి అయ్యింది. రేవంత్ సర్కార్‌కు ఏడాది సమయం ఇవ్వాలని భావించారు కేసీఆర్. అన్నట్టుగానే ఆయన ఇచ్చిన డెడ్ లైన్ పూర్తి అయ్యింది. దీంతో కేసీఆర్ రంగంలోకి దిగనున్నట్లు తెలుస్తోంది. రేవంత్ సర్కార్ ఏడాది పాలనపై చర్చించనున్నట్లు తెలుస్తోంది.

మారిన ఎమ్మెల్యేలపై కొత్త స్కెచ్

కేసీఆర్ ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. దీనిపై నేతలు తలో విధంగా చర్చించుకుంటున్నారు. అధికారం పోయిన తర్వాత కారు పార్టీకి చెందిన 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిపై వేటు వేయాలని బీఆర్ఎస్ పార్టీ సుప్రీంకోర్టు తలుపు తట్టింది. న్యాయస్థానం తీర్పు తమకు అనుకూలంగా ఉంటుందని ఆ పార్టీ నేతలు లెక్కలు వేస్తున్నాయి. ఇక్కడే కొత్త సమస్య మొదలైంది. న్యాయస్థానం తీర్పు వచ్చేలోపు బీఆర్ఎల్పీని కాంగ్రెస్‌లో విలీనం చేసే అవకాశాలున్నట్లు మరోవైపు వార్తలు వస్తున్నాయి.ఆ విషయాన్ని కాసేపు పక్కనబెడదాం. ఫిబ్రవరి 19న పార్టీ సమావేశం వల్ల కొత్త పిక్చర్ వస్తుందని ఆ పార్టీ భావిస్తోంది. ఆ రోజు సమావేశానికి రాని నేతలు మిగతా పార్టీలకు వెళ్లిపోవడం ఖాయమని అంటున్నారు. కచ్చితంగా కీలక నేతలంతా 19న మీటింగ్ కు వస్తారని అంటున్నారు. వచ్చే నేతలెవరు? రాకుండా ఉండేదెవరు? తెలుసుకునేందుకు హైకమాండ్ ఈ స్కెచ్ వేసిందని అంటున్నారు. నేతల భేటీలో ఎవరికి ఏయే విభాగాలను అప్పగించాలనే దానిపై ఓ క్లారిటీ రావచ్చని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. కేసీఆర్ నేరుగా బయటకు రాకపోయినా, పార్టీని నడిపించేందుకు సలహాలు, సూచనలు ఇస్తారన్నది కొందరి మాట. తొలుత స్థానిక సంస్థల ఎన్నికలు మార్చి సెకండ్ వీక్ లో ఉంటుందని ఆ పార్టీ భావించింది. ఏప్రిల్ తర్వాత అని చెప్పడంతో సభలను సైతం వాయిదా వేయాలని భావిస్తోంది. పై అంశాలపై బుధవారం జరగనున్న పార్టీ సమావేశంలో ఓ కొలిక్కి రావచ్చని అంటున్నారు.

# మిర్చి పంటకు దక్కని కనీస మద్దతు ధర

గుంటూరు,గుంటూరు సహా ఖమ్మం, వరంగల్ జిల్లాలు మిర్చిపంటకు పెట్టింది పేరు. ఇక్కడ అతర్జాతీయ నాణ్యతలకు అనుగుణంగా మిర్చి పండుతోంది. అయితే ఏటా రైతులు మిర్చి బస్తాలను వేసుకుని మార్కెట్ యార్డుల్లో పస్తులు ఉంటున్నా ధరలు దక్కడం లేదు. ఈ క్రమంలో మిర్చిబోర్డు కూడా ఏర్పాటు చేయాలన్న డిమాండ్‌ను ప్రభుత్వం పరిశీలించాలి. ఇప్పటికే పంటలు రాక మొదలయ్యింది. వరంగల్ ఎనుమాముల, ఖమ్మంయార్డులతో పాటు, గుంటూరు మిర్చియార్డుల్లో నిల్వలు గుట్టలుగా కనిపిస్తున్నాయి. గిట్టుబాటు ధర రాక, ఇళ్లల్లో నిల్వ చేసుకునేందుకు అవకాశం లేక ఈ ఏడాది మిర్చి రైతులు అల్లాడుతున్నారు. ఎకరాకు లక్షన్నర రూపాయల నుంచి రెండు లక్షల రూపాయల వరకు పెట్టుబడి అవుతోంది. 15 క్వింటాలు కూడా దిగుబడి రావడం లేదు. గిట్టుబాటు ధర లభించకపోవడం లేదు. దీంతో, తీవ్రంగా నష్టపోతున్నారు. గతేడాది ఫిబ్రవరిలో క్వింటాలుకు రూ.18 వేల నుంచి రూ.20 వేల వరకు ధర పలికింది. ప్రస్తుత ఏడాది రూ.9 వేలకు నుంచి రూ.13 వేల మించి ధర లభించడం లేదు. గత వారం రోజుల్లో క్వింటాలుకు రూ.3 వేలు తగ్గింది. అయినా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చోద్యం చూస్తున్నాయి. వాణిజ్య పంటల్లో పొగాకు, తేయాకు, పసుపు తదితర పంటలకు కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర ప్రకటిస్తోంది. మిర్చికి మాత్రం ప్రకటించడం లేదు. దీంతో, వ్యాపారుల దాయాదక్షిణ్యాలపై రైతులు ఆధారపడాల్సి వస్తోంది. 2018 నుంచి 2023 వరకు ధరలు మెరుగ్గా ఉన్నాయి. గత ఐదేళ్లలో సగటు ధర రూ.18 వేలకు తగ్గలేదు. గరిష్టంగా రూ.27 వేల వరకూ పలికింది. గతేడాది నుంచి ధరల తగ్గుదల ప్రారంభమైంది. మిర్చి ధరలో ఎంత భారీ వ్యత్యాసం ఎందుకు వచ్చిందో ప్రభుత్వం అధ్యయనం చేయాలి. సీజన్ మొదట్లోనే ధర తగ్గితే చివరికి ఎంత పతనం అవుతుందోనని ఆందోళనగా ఉంది. నష్టాలను భరించలేము. గిట్టుబాటు ధర కల్పించాలి.గతేడాది కనీస ధర రూ.12 వేల గరిష్ట ధర రూ.20 వేల వరకు వచ్చింది. ప్రస్తుత ఏడాది కనీస ధర రూ.9 వేలు, గరిష్ట ధర రూ.13 వేలు మాత్రమే వస్తోంది. తేమ శాతం, తాలు సాకులు చూపి ధరను రూ.7 వేలకు కూడా తగ్గించేస్తున్నారని రైతులు వాపోతున్నారు.



ఎగుమతులు లేవని చెబుతున్న వ్యాపారులు రోజుకు లక్ష టిక్కిలు వచ్చినా కొనేస్తున్నారని, తాము పండించిన సరుకు అంతా ఎటుపోతుందోనని ప్రశ్నిస్తున్నారు. బహిరంగ మార్కెట్లో రిటైల్ ధర కిలో రూ.200 నుంచి రూ.220 వరకు పలుకుతుండడాన్ని వారు గుర్తు చేస్తున్నారు. వారం రోజులుగా యార్డుకు సగటున రోజు 90 వేల నుంచి లక్ష టిక్కిల వరకు సరుకు వస్తోంది. ధరల తగ్గుదలపై రైతులు జిల్లాలోని ప్రజాప్రతినిధులపై రైతులు ఒత్తిడి తేగా, స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం తమ ఆర్థిక పరిస్థితి బాగా లేదని రైతులను ఆదుకోవాలని సిఎం చంద్రబాబునాయుడు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఇటీవల టిడిపి ఎంపిలు,ఆ పార్టీ పార్లమెంటరీ పార్టీ నాయకులు లావు శ్రీకృష్ణదేవ రాయలు ఢిల్లీలోని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహన్‌ను కలిశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరిసగం భరించాలని కేంద్రం ప్రతిపాదించిం ది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేదని, మొత్తం కేంద్రమే భరించాలని ఎంపిలు కోరారు.ఈ అంశంపై ఇంతవరకూ కేంద్రం నుంచి స్పందన లేదు. తక్షణం క్వింటాలుకు రూ.12 వేలు తగ్గకుండా మార్కెట్ ఇంటర్ వెన్షన్ పథకం కింద సాయం కావాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది. కేంద్రం ఇంతవరకు సానుకూలంగా స్పందించకపోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. కనీస మద్దతు ధర క్వింటాలుకు రూ.15 వేలు ప్రకటించాలని వారు కోరుతున్నారు.

# పాలిటిక్స్ పై నాని యూటర్న్,బీజేపీలోకి మాజీ ఎంపీ?

అమరావతి,ఒక్కసారి రాజకీయాల్లోకి వచ్చిఆ వాసన చూశాక దానికి దూరంగా జరగడం ధ్దాదాపుగా దుర్లభమేనని చెప్పక తప్పదు. ఎందుకంటే అన్ని రంగాలను శాసిస్తున్న రాజకీయ రంగం అన్నింటికీ పెద్దన్నగా వ్యవహరిస్తోంది. ఏ పని కావాలన్నా%ౌ% ఎవరితో కాకున్నా.. ఒక్క రాజకీయ నేత తలచుకుంటే ఆ పని నిమిషాల్లో పూర్తి అయిపోతుంది.పార్టీ ఏదన్నది ముఖ్యం కాదు. నేతకు లౌక్యం ఉంటే చాలు ఇట్టే పనులన్నీ అయిపోతాయి. కోరినవన్నీ సమకూరి పోతాయి. డబ్బే దస్కం కూడా వద్దన్నా వచ్చి చేరుతూనే ఉంటాయి.అం దుకే కాబోలుఇక రాజకీయాలకు నమస్కారం అటూ సంచలన ప్రకటన చేసిన విజయవాడ మాజీ ఎంపీ కేశినేని శ్రీనివాస్ అలియాస్ కేశినేని నాని తన స్టాండ్ పై యూటర్న్ తీసుకున్నారన్న వార్తలు వస్తున్నాయి. రాజకీయాల నుంచి తప్పుకుంటున్నానని ప్రకటించిన ఆయన ఇప్పుడు తన మనసును మార్చుకున్నట్టు తెలుస్తుంది.తిరిగి రాజకీయాల్లో యాక్టివ్ అయ్యేందుకు ఆయన దాదాపుగా సిద్ధం అయిపోయారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరితో ఇప్పటికే పలుమార్లు భేటీ అయిన నాని బీజేపీలో తన చేరికకు మార్గం సుగమం చేసుకున్నారు. అతి తొందరలోనే అధికారికంగానూ ఆయన బీజేపీలో చేరిపోతారన్న విశ్లేషణలు సాగుతున్నాయి.కేశినేని ట్రావెల్స్ అధినేతగా సమాజ ంలో మంచి గుర్తింపు సంపాదించుకున్న కేశినేని నానిటీడీపీతో తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు. 2014 సార్వత్రిక ఎన్నికల్లో విజయవాడ లోక్ సభ సీటు నుంచి టీడీపీ అభ్యర్థిగా బరిలోకి దిగిన ఆయన విజయం సాధించారు. 2019 లోనూ అదే స్థానం నుంచి ఆయనకు టీడీపీ అవకాశం కల్పించగావరుసగా రెండో సారి కూడా విజయం సాధించారు.టీడీపీలో ఆయనకు మంచి ప్రాదాన్యమే లభించించింది. పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు నుంచి ఫ్రీ హ్యాండ్ లభించిన నాని విజయవాడ లోక్ సభ పరిధిలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు



చేపట్టి తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు సంపాదించు కున్నారు.అయితే కుటుంబంలో నెలకొన్న విబేధాల కారణంగా టీడీపీకి దూరంగా జరిగిన నానిఉన్నట్టుండి వైసీపీలో చేరిపోయారు.2024 ఎన్నికల్లో విజయవాడ లోక్ సభ నుంచి ఆ పార్టీ అభ్యర్థిగా బరిలోకి దిగిటీడీపీ అభ్యర్థిగా పోటీ చేసిన తన సొంత తమ్ముడు కేశినేని శివనాథ్ అలియాస్ చిన్ని చేతిలో ఓటమిపాలయ్యారు.దీంతో షాక్ తిన్న నాని ఇక తాను రాజకీయాల్లో కొనసాగబో నంటూ సంచలన ప్రకటన చేశారు. అయితే రాజకీయాలను విడిచి ఆయన ఉండలేకపోతున్నారన్న వాదనలు వినిపించగాఆ మాట నిజమేనన్నట్లుగా తిరిగి రాజకీయాల్లోకి వచ్చే దిశగా ఆయన అడుగులు వేస్తున్నారు.టీడీపీతో మిత్రపక్షంగా సాగుతున్న బీజేపీలో చేరే నాని సోదరుడితో కలిసి ఎలా సాగుతారోనన్న అంశంపై ఆసక్తికర విశ్లేషణలు సాగుతున్నాయి.

# టీకాంగ్రెస్‌లో ఏం జరుగుతోంది?



హైదరాబాద్,తెలంగాణ కాంగ్రెస్‌లో ఏం జరుగుతోంది..? నేతలు వర్గాల వారిగా విడిపోయారా? తమ ఆధిపత్యం కోసం పార్టీకి, ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తున్నారా? క్రమంగా ప్రభుత్వానికి ప్రజా మద్దతు తగ్గిపోతోందా? ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నప్పటికీ ప్రజలు ప్రభుత్వం పట్ల వ్యతిరేకతను వ్యక్తం చేస్తున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. నెల రోజుల క్రితం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఓ అంతర్గత సర్వేలో ఈ విషయంపై స్పష్టత వచ్చిదని కాంగ్రెస్ వర్గాల్లో టాక్ నడుస్తోంది. పార్టీకి, ప్రభుత్వానికి మధ్య సమన్వయం లేకపోవటంతో ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందన్న విషయాన్ని పార్టీ అధిష్ఠానం పెద్దలు గుర్తించారని అంటున్నారు. ఈ క్రమంలోనే పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ కీలక మార్పులు చేసేందుకు రాహుల్ గాంధీ టీం రంగంలోకి దిగింది. ఇందులో భాగంగానే మొదటి వేటు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి దీపాదాస్ మున్షీపై పడిందని కాంగ్రెస్ వర్గాలే చెబుతున్నాయి. ఆమె స్థానంలో రాహుల్ గాంధీకి అత్యంత నమ్మకస్తురాలైన మీనాక్షి నటరాజన్ ను తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జిగా రాహుల్ గాంధీ నియమించారు. దీపాదాస్ మున్షీని పక్కకు తప్పించడం పట్ల కాంగ్రెస్‌లోని మెజార్టీ నేతలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వంపై ప్రతిపక్ష పార్టీల నేతలు విమర్శలు ఎక్కుపెడుతున్న వేళ.. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతున్న వేళ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ మార్పు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశం అయ్యింది. అయితే పార్టీని, ప్రభుత్వాన్ని సమన్వయం చేయడంలో దీపాదాస్ మున్షీ ఫెయిల్ అయ్యారన్న విమర్శలు కూడా ఉన్నాయి. పార్టీలో సీనియర్లను ఏ మాత్రం పట్టించుకోకుండా తనకంటూ ఓ వర్గాన్ని ఏర్పాటు చేసుకుని దీపాదాస్ మున్షీ ఏకపక్షంగా వ్యవహరించారని మెజార్టీ శాతం నేతలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వంలో కీలకంగా ఉన్నవారితో కూడా దీపాదాస్‌కు ఏ మాత్రం కోఆర్డినేషన్ లేదని కాంగ్రెస్ వర్గాల్లో టాక్ ఉంది. మరోవైపు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ నిర్ణయాలతో ప్రమేయం లేకుండా ఆమె సొంత నిర్ణయాలు తీసుకుంటున్నారని.. పార్టీలోనే కాక ప్రభుత్వంలోనూ ఆమె జోక్యం పెరిగిందన్న వాదన ఉంది. కొంతమంది అధికారులను తన దగ్గరకు పిలిపించుకుని పనులు చేయించుకున్నారన్న టాక్ ఉంది. అయితే గతంలో ఈ విషయంపై మీడియా ప్రశ్నించగా రేవంత్ రెడ్డి, మహేశ్ కుమార్ గౌడ్ లు అదేంలేదని కొట్టిపారేశారు. కానీ, పార్టీలో ఏకపక్ష నిర్ణయాలకు తోడు ప్రభుత్వంలో జోక్యం పెరగడంతో ఆమెపై రాహుల్ గాంధీకి, కాంగ్రెస్ పెద్దలకు రాష్ట్ర పార్టీ నేతలు పలుసార్లు ఫిర్యాదులు సైతం చేశారని తెలుస్తోంది.ముఖ్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కాంగ్రెస్ నేతలు పూర్తిగా విఫలమయ్యారనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు రేవంత్ సర్కార్ అహర్నిశలు కృషి చేస్తుంది. ఇప్పటికే మహిళలకు ఫ్రీ బస్సుతోపాటు రైతు రుణమాఫీ, రైతు భరోసా నిధులు విడుదల, ఇంధిరమ్మ ఇళ్ల పథకం, ఇంధిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు ఇలా అనేక ప్రతిష్టాత్మక కార్యక్రమాలను అమలు చేస్తుంది. వీటిని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో క్షేత్రస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు కాంగ్రెస్ నేతలు విఫలమవుతున్నారు. ముఖ్యంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేకపోయినా.. రైతు రుణమాఫీని రేవంత్ సర్కార్ ప్రతిష్టాత్మకంగా తీసుకొని అమలు చేసింది. కానీ, చివరికి ప్రభుత్వానికే చెడ్డపేరు వచ్చింది. దీనికి కారణం.. రుణమాఫీ అమలును ప్రజల్లోకి పార్టీ నేతలు బలంగా తీసుకెళ్లకపోవటమే. ఈ విషయంలో పార్టీని, ప్రభుత్వాన్ని సమన్వయ పర్చడంలో దీపాదాస్ మున్షీ విఫలమయ్యారన్న వాదన బలంగా ఉంది. దీనికితోడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆమెకు మధ్య గ్యాప్ ఏర్పడిందన్న చర్చకూడా కాంగ్రెస్ వర్గాల్లో ఉంది. దీంతో రాహుల్ గాంధీ టీం రంగంలోకిదిగి ఆమెను రాష్ట్ర పార్టీ ఇంచార్జి బాధ్యతల నుంచి తప్పించారని సమాచారం. కొత్త ఇన్‌ఛార్జ్‌గా మీనాక్షి నటరాజన్ నియమితులయ్యారు. మున్షీ స్థానంలో ఆమె ఫుల్ టైం కార్యకలాపాలు కొనసాగించనున్నారు. రాహుల్‌గాంధీ టీమ్‌లో కీ పర్సన్‌గా మీనాక్షికి పేరుంది. అయితే, ఆమె ముందు అనేక సవాళ్లు ఉన్నాయి. ముఖ్యంగా పార్టీ నేతల్లో ఐక్యత కోసం ఆమె ప్రయత్నాలు చేయాల్సి ఉంది. పార్టీకి, ప్రభుత్వానికి మధ్య సమన్వయం పెంచి ప్రభుత్వ పథకాలకు గ్రామ స్థాయి నుంచి విస్తృత ప్రచారం పొందేలా మీనాక్షి చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. దీనికితోడు త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల సమయం నాటికి గ్రామ స్థాయిలో ప్రజల్లో ప్రభుత్వంపై నెలకొన్న వ్యతిరేకతను తొలగించి, కాంగ్రెస్ ప్రభుత్వం అద్భుత పాలన అందిస్తున్నదన్న భావన ప్రజలలో కలిగేలా చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇవన్నీ సక్రమంగా జరగాలంటే.. పార్టీ నేతల మధ్య సఖ్యతతో పాటు.. పార్టీకి, ప్రభుత్వానికి మధ్య సమన్వయం కొనసాగేలా చేయాలి. ఆమేరకు మీనాక్షి నటరాజన్ ఏ మేరకు విజయవంతం అవుతారన్న అంశం కాంగ్రెస్ వర్గాల్లో ఆసక్తిని రేపుతుంది.అయితే, మీనాక్షి నటరాజన్ రాహుల్ గాంధీకి విశ్వాసపాత్రురాలు. ఒక విధంగా చెప్పాలంటే ఆమె రాహుల్ కు నమ్మిన బంటు. ఈ పరిస్థితుల్లో రాష్ట్రంలోని కాంగ్రెస్ నేతలు ఏ మాత్రం తప్పుచేసినా నేరుగా రాహుల్ వద్దకు ఫిర్యాదులు వెళ్లే అవకాశాలు ఉన్నాయి. దీంతో కాంగ్రెస్ నేతలు సైతం వర్గాలుగా విడిపోకుండా ఐక్యతారాగంతో పార్టీ బలోపేతంపై దృష్టిసారిస్తూ.. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తారని కాంగ్రెస్ కార్యకర్తలు భావిస్తున్నారు.

# పసుపు ఎగుమతుల ద్వారా విదేశీ మారకం



నిజామాబాద్,నిజామబాద్ కేంద్రంగా పసుపు బోర్డుల ఏర్పాటైనందున ఇక పసుపును అంతర్జాతీయంగా ఉత్పత్తి చేసి, ఎగుమతులు చేసేలా ప్రోత్సహించాల్సి ఉంది. ఇందుకు బోర్డు కార్యాచరణ కు దిగాలి. పసుపు బోర్డుకి సంబంధించిన ఈ విజయగాథ నిజామాబాద్ రైతుల పోరాట పటిమను, కృషిని, పట్టుదలని ప్రతిబింబిస్తోంది. దేశవ్యాప్తంగా ఇతర రైతులకు కూడా ఇది ఒక ఆదర్శంగా నిలిచింది. నిజామాబాద్‌తో పాటు జగిత్యాల, ఆదిలాబాద్‌లోని కొన్ని ప్రాంతాల్లో కూడా పసుపు విరివిగా పండుతుంది. ఎపిలోని కొన్ని ప్రాంతాల్లో కూడా పసుపు పండుతుంది. మన పసుపు ఎక్కువగా బంగ్లాదేశ్, యూఏఈ, అమెరికా, మలేషియాకి ఎగుమతి అవుతున్నది. కాగా, వ్యవసాయ విభాగానికి అందించే సబ్సిడీలు నేరుగా రైతులకు చేరాల్సిన అవసరం ఉంది. రైతులు, వ్యవసాయ పరిశ్రమల మధ్య లాభాలను సమానంగా పంచుకోవాలి. రైతులు వ్యవసాయానికి ఖర్చుచేసే ప్రతి రూపాయి దేశ ఆర్థిక వ్యవస్థను బలపరుస్తుంది. గత సంవత్సరం, 2023-24, భారతదేశంలో 3.05 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో 10.74 లక్షల టన్నుల ఉత్పత్తితో పసుపు సాగు చేయబడింది. ప్రపంచ పసుపు ఉత్పత్తిలో 70శాతంనకు పైగా భారతదేశం పండిస్తోంది. మన దేశంలో 30 రకాల పసుపు ఉత్పత్తి అవుతోంది. భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద పసుపు ఉత్పత్తిదారు, వినియోగదారు, ఎగుమతిదారు. ప్రపంచ వాణిజ్యంలో భారతదేశం 62శాతం కంటే ఎక్కువ వాటాను కలిగి ఉంది. 2023-24లో, 226.5 మిలియన్ డాలర్ల విలువైన 1.62 లక్షల టన్నుల పసుపు ఉత్పత్తులు ఎగుమతి అయ్యాయి. భారతదేశం నుంచి పసుపు ఎగుమతులు 2030 నాటికి బిలియన్ డాలర్లకు పెరుగుతాయని అంచనా. ఇకపోతే పసుపుబోర్డుకు ముందు స్పైసెస్ బోర్డు అన్నారు. నిజానికి దీనిని 1987 కేరళలోని కొచ్చిన్ లో 52 సుగంధ ద్రవ్యాలు, మసాలా ఉత్పత్తుల ఎగుమతిని ప్రోత్సహించడానికి, అభివృద్ధి చేయడానికి స్థాపించారు. పసుపు కూడా స్పైసెస్ బోర్డు పర్యవేక్షణలో ఉండేది. కానీ అంత ప్రాధాన్యం ఉండేది కాదు. కాబట్టి ప్రత్యేక బోర్డు సాధనకు 2019 లోక్ సభ ఎన్నికల్లో బాండ్ పేపర్ రాసి ఇచ్చిన బీజేపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ ను గెలిపించి, పసుపు రైతుల గళం ఢిల్లీలో వినిపించాలనుకున్నారు. 2020లో కేంద్రం నిజామాబాద్‌లో స్పైసెస్ బోర్డు ప్రాంతీయ కార్యాలయం, ఎక్స్‌టెన్షన్ సెంటర్‌ను ఏర్పాటు చేసింది. ఈ సెంటర్ 'ట్రేడ్ ఇన్‌ఫ్రాస్టక్చర్ ఫర్ ఎక్స్‌పోర్ట్ స్కీమ్'ని అమలుపరుస్తూ పసుపు సాగుకు మౌలిక వసతులు కల్పిస్తూ ఎగుమతు లకు పెంపొందించడానికి దోహదపడింది. కానీ, పసుపు రైతులు ప్రత్యేక బోర్డు కావాలని పట్టుబట్టారు. రైతుల అలుపెరగని పోరాటాన్ని గుర్తించి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పాలమూరు ప్రజాగర్జన సభలో పసుపు బోర్డు ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు. ఆ తర్వాత సంక్రాంతి పండుగ సందర్భంగా నిజామా బాద్ కేంద్రంగా పసుపు బోర్డు ప్రారంభోత్సవం చేశారు. ఇది ఓ విజయమైతే...రైతులు పంటలను పండించి, ఆదాయం పొందితే అంతకుమించిన విజయం ఉండదు.

## యాసిడ్ దాడి దుర్మార్గుడ గణేశ్ అరెస్ట్


మదనపల్లె,అన్నమయ్య జిల్లాలోని గుర్రంకొండలో యువతిపై ప్రేమోన్మాది యాసిడ్ దాటి ఘటనలో ప్రేమోన్మాది గణేష్‌ను పోలిసులు అరెస్ట్ చేశారు. నిందితుడు గణేష్ ను మిడియా ముందు ప్రవేశ పెట్టిన జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు వివరాలు వెల్లడించారు. ఘటన జరిగిన 24 గంటల్లోనే నిందితుడు గణేష్ ను అరెస్టు చేశామని.. పక్కా పథకం ప్రకారమే గౌతమిపై గణేష్ దాడికి పాల్పడ్డినట్లు తెలిపారు. దాడి చేయాలని ఉద్దేశంతోనే ముందు రోజే బాత్ రూమ్‌లు శుభ్రం చేసే యాసిడ్ బాటిల్ కొనుగోలు చేశాడు.. ఇక, మరుసటి రోజు తెల్లవారుజామునే బాధితురాలి ఇంటికి వెళ్లి.. ఒంటరిగా ఉన్న సమయం కోచి వేచిచూశాడని.. ఆ తర్వాత కత్తితో దాడి చేసి తర్వాత తన వెంట తెచ్చుకున్న యాసిడ్ ను గౌతమి నోట్లో పోసి, తాగించేందుకు ప్రయత్నించాడన్నారు. అసమయంలో గౌతమి కొంతవరకు ధైర్యంగా ప్రతిఘటించిందన్నారు..ఇక, గణేష్, గౌతమి ఇద్దరూ డిగ్రీలో స్నేహితులని వెల్లడించారు జిల్లా ఎస్పీ.. అయితే, తనను ప్రేమించాలంటూ తన వెంట పడుతోన్న గణేష్‌ను తొలినుంచి సదరు యువతి దూరం పెడుతూ వచ్చింది.. ప్రేమించాలని ఒత్తిడి తెచ్చినా.. నిరాకరించింది.. అయితే గౌతమికి వివాహం ఖాయమైందని తెలిసే ఈ దాడికి పాల్పడినట్టు

# ఫిబ్రవరిలోనే ఠారెత్తిస్తున్న ఎండలు..

హైదరాబాద్,: ఫిబ్రవరిలోనే ఎండలు ఠారెత్తిస్తున్నాయి. ఈ వేసవి పాత రికార్డులను తిరగరాసేలా ఉన్నదని వాతావరణ శాఖ అంచనా వేస్తున్నది. మార్చి 15 నుంచి ఉష్ణోగ్రతలు భారీగా పెరుగనున్నట్టు అధికారులు పేర్కొంటున్నారు. ఇప్పటికే తెలంగాణలో రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. వారం రోజుల్లో మహబూబ్‌నగర్, ఆదిలాబాద్, రామగుండం, ఖమ్మం జిల్లాలో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3 డిగ్రీలు పెరిగాయి. ఫిబ్రవరిలోనే ఎండలు మండిపోతే.. ఇక ఏప్రిల్, మే నాటికి పరిస్థితి మరింత దారుణంగా ఉండవచ్చని ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతున్నది.

జిల్లాల వారీగా ఉష్ణోగ్రతలు..

రాష్ట్రవ్యాప్తంగా ఆదివారం పగటి ఉష్ణోగ్రతలు 35.7 నుంచి 37.7 డిగ్రీల మధ్య నమోదయ్యాయి. రాబోయే మూడు రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశాలున్నట్టు వాతావరణ శాఖ తెలిపింది. ఖమ్మం జిల్లా రావినూతలలో 37.7 డిగ్రీల గరిష్ఠ, జనగామలో 35.7 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదయ్యాయి.



అదేవిధంగా పెద్దపల్లి 37.6, భద్రాద్రి, జగిత్యాల, జోగులాంబగద్వాల తదితర జిల్లాల్లో 37.5 డిగ్రీల చొప్పున నమోదైనట్లు వాతావరణ శాఖ వివరించింది.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com